ఈ నెల రెండో వారంలో ఉప్పు సత్యాగ్రహం చిత్రం విడుదల

విశాఖ ఉక్కు పరిరక్షణ, ప్రత్యేక హోదా సాధన పైనే సినిమా

నిర్మాత, దర్శకుడు, కదానాయకుడు సత్యారెడ్డి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: జనం ఎంటర్ ప్రైజెస్ పతాకంపై నిర్మాణం జరిగిన ఉప్పు సత్యాగ్రహం చిత్రాన్ని అంతా చూసి విజయవంతం చేయాలని సిని మా దర్శకులు నిర్మాత రచయిత పి సత్యారెడ్డి కోరారు చిత్ర ప్రచార కార్యక్రమం కోసం చిత్ర బృందం రాష్ట్రం లోని అన్ని జిల్లాలను బస్సుయాత్ర ద్వారా తిరుగుతూ శనివారం విజయనగరం చేరుకున్నారు ఈ సందర్భంగా విజయ నగరంలోని కోట జంక్షన్ వద్ద ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు విశాఖ ఉక్కు ఎందరో మహానుభావుల ప్రాణ త్యాగాలతో లభించిందని అటు వంటి ఉక్కు పరిశ్ర మను ప్రైవేటీకరణ చేస్తే ఆంధ్రప్రదేశ్ నష్టపోతుందని అన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమను రక్షించుకునే లక్ష్యంతో ఈ చిత్రాన్ని నిర్మించామని అన్నారు ప్రముఖ ప్రజా గాయకుడు గద్దర్ చివరిసారిగా చిత్రంలో నటించారని పాటలు రాశారని అన్నారు విశాఖ ఎంపీ ఎంవివి సత్యనారాయణ తదితర ప్రముఖులు ఈ చిత్రంలో నటించారన్నారు ఈ సినిమాను డిసెంబర్ నెల రెండవ వారంలో విడుదల చేస్తామని, ప్రజల కోసం తీసిన ఈ సినిమాను ప్రతి ఒక్కరూ చూసి విజయవంతం చేయా లని కోరారు, సమావేశంలో చిత్ర బృందం సభ్యులు పాల్గొన్నారు.

ఓటు నమోదు స్పెషల్ క్యాంపియన్ డే విధులు సక్రమంగా నిర్వర్తించాలి : ఆర్డీవో

విశాలాంధ్ర-బొబ్బిలి: ఓటు హక్కు నమోదు కార్యక్రమంస్పెషల్ క్యాంపెయిన్ డే సందర్భంగా రెవిన్యూ డివిజనల్ అధికారిణి సాయిశ్రీ శనివారం పట్టణ పరిధిలో పోలింగ్ స్టేషన్ నెంబర్ 46, 47, 48, 49, 74,75,76,77,78 పోలింగ్ స్టేషన్ లను సందర్శించి బిఎల్ఓలకు తగు సూచనలు జారీ చేశారు. ఆదివారం కూడా స్పెషల్ క్యాంపెయ్న్ డే ఉన్నందు వల్ల అందరూ బిఎల్వోలు కూడా వారి వారి పరిధి లోని పోలింగ్ స్టేషన్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 వరకు ప్రజలకు అందుబాటులో ఉండి ఓటు నమోదుకై ఫామ్ 6, తొలగింపు కోసం ఫారం 7 మరియు సవరణల కోసం ఫారం 8 క్లైమ్ లను తీసుకోవాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. తాసిల్దార్ దోల రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

తుఫాన్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

కలెక్టర్ నాగలక్ష్మి

వివిశాలాంధ్ర-విజయనగరం: బంగాళా ఖాతంలో ఏర్పడిన తుఫాన్ ఈ నెల 3 నుండి 6వ తేదీ వరకు జిల్లాపై ప్రభావం చూపనున్నట్లు తుఫాన్ హెచ్చరికలు ఉన్నం దున జిల్లా యంత్రాంగం అప్రమతంగా ఉండాలని కలెక్టర్ నాగలక్ష్మి సూచించారు. ముఖ్యంగా 4 నుండి 6 వరకు తీవ్ర తుఫాన్ హెచ్చరికలు ఉన్న దృష్ట్యా ఏ సమయం లోనైనా అత్యవసరంగా హాజరు కావడానికి ప్రతి ఒక్కరూ సన్నద్ధంగా ఉండాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. తుఫాన్ వల్ల ఆస్తి, ప్రాణనష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, శెలవులు కూడా మంజూరు చేయడం జరగవని, తుఫాన్ ను సమర్ధవంతంగా ఎదుర్కోడానికి సన్నద్ధంగా ఉండాలని సూచించారు. తుఫాన్, గాలుల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, అత్యవసరం అయితే తప్ప బైటకు రావద్దని కోరారు.

యువ ఓటర్ల నమోదుపై సారించండి

కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశాలు

ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమం తనిఖీ

విశాలాంధ్ర-డెంకాడ/గంట్యాడ: యువ ఓటర్ల నమోదుపై బిఎల్ఓలు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. ఆమె శనివారం గంట్యాడ మండలం రామవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నరవ ఎంపియుపి స్కూల్, డెంకాడ మండలం జొన్నాడ పోలింగ్ కేంద్రాల్లో నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. బిఎల్ఓల రిజిస్టర్లు, క్లెయిములు, ధరఖాస్తులను తనిఖీ చేశారు. ఫారమ్ 6,7,8లను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, 18 ఏళ్లు దాటిన ప్రతీఒక్కరికీ ఓటుహక్కు కల్పించాలని ఆదేశించారు. శని,ఆదివారాల్లో నిర్వహిస్తున్న ప్రత్యేక నమోదు కార్యక్రమంలో ప్రధానంగా దీనిపైనే దృష్టి సారించాలని సూచించారు. అలాగే డోర్ టు డోర్ సర్వేని అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని, ప్రతీ ఇంటికీ బిఎల్ఓలు తప్పనిసరిగా వెళ్లి సర్వే చేయాలని ఆదేశించారు. అదేవిధంగా ఒకే డోర్ నెంబరులో పదిమంది కంటే ఎక్కువగా ఉన్న ఓటర్లు, సున్నా లేకా తప్పుడు డోర్ నెంబర్లు నమోదైన ఇళ్లకు వెళ్లి, తనిఖీ చేసి జాబితాల్లో సరిచేయాలని సూచించారు. మరణించిన ఓటర్ల ఇళ్లకు వెళ్లి, నోటీసులు ఇచ్చి వారి పేర్లను తొలగించాలని ఆదేశించారు. ఎటువంటి తప్పులు లేకుండా అత్యంత ఖచ్చితమైన ఓటర్ల జాబితాలను రూపొందించాలని కలెక్టర్ కోరారు. పర్యటనలో గంట్యాడ తాశిల్దార్ పి.నీలకంఠేశ్వరరెడ్డి, డిప్యుటీ తాశిల్దార్ సతీష్, డెంకాడ తాశిల్దార్ ఆదిలక్ష్మి, డిటిలు పాల్గొన్నారు.

ఎస్ కార్పొరేషన్ చైర్మన్ రేసులో రేగాన

విశాలాంధ్ర-విజయనగరం : రాష్ట్ర ఎస్‌సి కార్పొరేషన్ చైర్మన్ పదవి రేసులో రేగాన శ్రీనివాసరావు పేరు వినిపిస్తోంది. ప్రస్తుతం టూరిజం బోర్డ్ డైరెక్టర్ గా వ్యవహరిస్తున్న రేగాన పట్ల వైసిపి జిల్లా నాయకత్వానికి సానుకూల దృక్పధం వుండడం కలిసివచ్చే అంశంగా ఆయన అభిమానులు చెపుతున్నారు. 1990లో కాంగ్రెస్ సభ్యత్వంతో కార్యకర్తగా రాజకీయాల్లోకి వచ్చిన రేగాన తనపనితీరుతో నాయకుల మన్ననలం దుకున్నారు. 1992లో సతివాడ నుంచి కాంగ్రెసు పార్టీ ప్రచార కమిటి చైర్మన్ గా పనిచేశారు. 1993లో నెల్లిమర్ల మండలం నుంచి ఎస్ సెల్ చైర్మన్ గా పనిచేశారు. మాజి మంత్రి దివంగత నేత పెనుమత్స సాంబశివరాజు అనుయాయునిగా రేగాన అందరికీ సుపరిచితుడు.2007-09 సమయంలో పెనుమత్స సాంబశివరాజు టీటిడి సభ్యునిగా వున్న సమయంలో రేగాన ఆయన సహాయకునిగా వ్యవరించారు.2014లో వైసిపి లో చేరారు.2016లో ఎస్ సి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గా పనిచేశారు. 2022 నుంచి పర్యాటక శాఖ డైరక్టర్ గా పనిచేస్తున్నారు.రేగాన ను ఎస్ సి కార్పొ రేషన్ చైర్మన్ గా అవకాశం రావాలని ఆయన అభిమానులు ఆకాంక్షిస్తున్నారు.

ఆడుదాం ఆంధ్రా క్రీడా కిట్లు పంపిణీ

విశాలాంధ్ర-గుర్ల: మండలంలో స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం 24 ను గ్రామ సచివాలయాలకు క్రీడా కిట్లను ఎంపీపీ పొట్నూరు ప్రమీల, వైకాపా జిల్లా కార్యవర్గ సభ్యులు పొట్నూరు సన్యాసి నాయుడు, వైయస్సార్సీపి పలాస నియోజవర్గం పరిశీలికలు కె.వి సూర్యనారాయణ రాజు, జడ్పిటిసి శీర అప్పల నాయుడు పంపిణీ చేశారు. భారతదేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఆడుదాం ఆంధ్రా కార్యక్రమానికి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారాన్నారు ఈ కార్యక్రమంలో వైఎస్ ఎంపీపీ తోట తిరుపతిరావు, మండల పార్టీ అధ్యక్షులు జమ్ము స్వామినాయుడు, ఎంపీటీసీ బుర్లె జోగి నాయుడు, ఎంపీడీవో కళ్యాణి, పంచాయతీ విస్తరణ అధికారి గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్రాను విజయవంతం చేద్దాం

డీసీసీబీ చైర్మన్ చిన రామునాయుడు



విశాలాంధ్ర-వేపాడ: ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ కోసం సీఎం జగన్మోహన్ రెడ్డి ఈ నెల 15నుంచి ఆడుదాం ఆంధ్రా పేరిట నిర్వహించనున్న క్రీడో త్సవాలలో పాల్గొని విజయవంతం చేద్దామని డీసీసీబీ చైర్మన్ వేచలపు వెంకట చిన రామునాయుడు పిలుపునిచ్చారు. మండలపరిషత్ సమావేశ మందిరంలో శనివారం ఐదు క్రీడలకు సంబంధించి ప్రభుత్వం సరఫరా చేసిన క్రీడా సామగ్రిని ప్రదర్శించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ టీవీలు, సెల్ ఫోన్లు వచ్చిన తర్వాత అటల్లో పాల్గొనడం మానేసి ఆటలను చూడటానికే యువకులు ప్రాధాన్యత ఇవ్వడం వల్ల శారీకంగా శ్రమ తగ్గిపోయిందన్నారు. అందుకే సీఎం జగన్మోహన్ రెడ్డి ఆడుదాం ఆంధ్రా పేరిట క్రీడలను ప్రోత్సహించడం ద్వారా ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి నడుం బిగించారన్నారు. గ్రామాల్లో 15ఏళ్ళు దాటిన ప్రతి ఒక్కరూ ఈ క్రీడల్లో పాల్గొనాలని, గ్రామ, మండల, నియోజకవర్గం, జిల్లా, రాష్ట్ర స్థాయి క్రీడల్లో విజేతలుగా నిలవాలని ఆకాక్షించారు. ఈ క్రీడాపరికరాల ప్రదర్శనలో ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు, జడ్పీటీసీ ఎస్ అప్పారావు, వైస్ ఎంపీపీలు అడపా ఈశ్వరరావు, దాయిరి ముత్యాలమ్మ, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఈర్లె సన్యాసినాయుడు, వలువురు ఎంపీటీసీ సభ్యులు, ఎంపీడీఓ పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

55 మందికి కంటి వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-చీపురుపల్లి: మానవీయత సంస్థ ఆధ్వర్యంలో విజయనగరం పుష్ప గిరి కంటి ఆసుపత్రి వారితో ఉచిత కంటి వైద్య శిబిరం శనివారం నిర్వహించ బడింది. కళ్ళు లేని జీవితం సర్వం చీకటిమయం.. సర్వేంద్రి యానం నయనంప్రధానం అని సంస్థ నిర్వాహకులు అన్నారు. ఈ మేరకు కొత్త అగ్రహారం, రిక్షాకాలనీ గ్రామంలో, ఈ నేత్ర వైద్య శిబిరంలో 55 మందికి కంటి వైద్య పరీక్షలు చేశారు. పరీక్షలకు అందులో కంటి ఆపరేషన్లకు 22 మందిని తీసుకొని వెళ్ళటం జరిగింది. ఇందులో రిక్షా కాలనీ పెద్దలు (వార్డ్ మెంబర్, మజ్జి శంకర రావు, శ్రీనివాస్ పట్నాయక్, పైడి నాయుడు), బీవీ గోవిందరాజులు, మానవీయత పాల్గొన్నారు.

నూతన ఆరోగ్య ఉపకేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే శంబంగి

విశాలాంధ్ర-తెర్లాం: మండలం వెలగవలస గ్రామంలో సుమారు 20.80లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మిం చిన ఆరోగ్య ఉప కేంద్రం ప్రారంభో త్సవానికి ముఖ్య అతిథిగా బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు హాజరై స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నర్సుపల్లి ఉమాలక్ష్మి, జడ్పీటీసీ ప్రతినిధి గర్బాపు రామారావు,వైస్ ఎంపీపీ చెపేన సత్యనారాయణ,సర్పంచ్ చెపేన పాల్గుణరావు, మండల పార్టీ అధ్యక్షుడు తెంటు సత్యం నాయుడు, మండల ఎంపీటీసీలు, సర్పంచులు,వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

తుపానుపై మండల వ్యవసాయధికారి శిరీష హెచ్చరికలు

విశాలాంధ్ర-తెర్లాం/బాడంగి: మండలం లో వీరాసగరం, తెంటువలస గ్రామాల్లో సందర్శించి తుపాను హెచ్చరికలు గురించి రైతులకు తెలిపి అప్రమత్తం చేసారు. వరి కోతలు ఈ నెల 6వ తేదీ తరువాత చేసుకోవాలని కోసి పనలు మీద ఉన్నవాటిని కుప్పలు వేసుకోవాలని, నూర్పిడి చేసి ఉన్న వరి పంటలని సంరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. మండలంలో అన్ని రైతు భరోసా కేంద్రం లలో ఆర్‌బికె సిబ్బంది వాతావరణ హేచ్చరికలు తో రైతుల్ని అప్రమత్తం చేస్తున్నట్లు తెలియజేశారు.

తుఫాన్ పై రైతులకు అవగాహన

విశాలాంధ్ర-గజపతినగరం : మండలంలోని కొత్త బగ్గం గ్రామంలో రైతులకు శనివారం మండల వ్యవసాయ అధికారి సిహెచ్ ధనలక్ష్మి తుఫాన్ హెచ్చరికలపై రైతులకు అవగాహన కల్పించారు నేటి నుంచి ఆరో తేదీ వరకు తుఫాన్ హెచ్చరిక ఉన్నందున రైతులు వరి కోతలు నిలిపివేయా లన్నారు కోసిన పంటలను కుప్పలుగా వేయాలని నూర్పు వేసిన అంటను తడవకుండా తార్పాన్లతో కప్పాలని సూచించారు రైతులు పాల్గొన్నారు.

మత్స్యకారులు సముద్ర వేటకు వెళ్లవద్దు

తహశీల్దార్ బంగార్రాజు

విశాలాంధ్ర-భోగాపురం: మత్స్య కారులు సముద్రంలోకి వేటకు వెళ్లవద్దని తహశీల్దార్ బంగార్రాజు కోరారు. బంగాళా ఖాతంలో ఏర్పడిన తీవ్ర తుఫాన్ నేపథ్యంలో మండలంలోని సముద్ర తీర గ్రామమైన కొంగవానిపాలెం సందర్శించి గ్రామాన్ని తహశీల్దార్ బంగార్రాజు సందర్శించారు. గ్రామంలో ప్రజాప్రతినిధులు, మత్స్యకారులతో భారీ వర్షాలు తుఫాను హెచ్చరికల దృష్ట్యా సూచన లు ఇచ్చారు. రానున్న రెండు రోజులు ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని కోరారు. అలాగే రైతులు వరి కోతలు వాయిదా వేసుకోవాలని అన్నారు.

గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలి

మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వరరావు

విశాలాంధ్ర-మెంటాడ : రాష్ట్రం లో ప్రతి పేదవాడికి సొంత ఇంటి కల నెరవేరాలని రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి నవ రత్నాల పేరట ఇండ్ల స్థలంతో పాటు నిర్మాణం కొరకు నిధులు కూడా మంజూరు చేస్తూ పేదవాడి సొంత ఇంటి కల నెరవేరడంకై ఎంతో కృషి చేస్తున్నారని నిర్మాణాలు వేగవంతం కావడానికి అధికారులు పాత్ర చాలా ప్రాముఖ్యమని మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వరరావు అన్నారు. మండల ప్రజా పరిషత్ సమావేశ భవనంలో శనివారం మండల స్థాయి అధికారు లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలానికి 1645 ఇండ్లు ప్రభుత్వం మంజూరు చేసిందని వీటిలో 224 పునాది దశలో ఉన్నాయని రూపు లెవెల్లో 70 ఉన్నాయని 1078 ఇల్లులు పూర్తయ్యాయని జనవరి నెలాఖరకు 290 ఇల్లు పూర్తిచేయాలని వీటి నిర్మాణాలు పూర్తి చేయించే బాధ్యత 15మంది మండల స్థాయి అధికారులను నియమించడం జరిగిందని అన్నారు. ఇప్పటివరకు సంబంధిత లేఔట్‌లో నిర్మాణాలు ప్రారంభించ కపోయినా పునాదిస్థాయిలో ఆపేసిన అది వేరొకరికి బదలా యించడం జరుగుతుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో త్రివిక్రమరావు, ఎంపీపీ సారికి ఈశ్వరరావు, డిటి వెంకట్రావు, హౌసింగ్ ఏఈ ప్రసన్న డేవిడ్‌కుమార్ తదితర్లు పాల్గొన్నారు.

పంచారామాలకు ప్రత్యేక బస్సు

విశాలాంధ్ర-శృంగవరపుకోట: శృంగవరపుకోట డిపో నుంచి భద్రాచలం, పంచారామాల దర్శనానికి శనివారం ఒక ప్రత్యేక బస్సు పంపినట్లు డిపో మేనేజర్ కె. రమేష్ తెలియపరిచారు. అలాగే విహార యాత్రలకు, అరకు, విశాఖ, ఉత్తరాంధ్ర పర్యటనకు ప్రత్యేక బస్సులు డిపో నుంచి ఏర్పాటుచేస్తామని చెప్పారు. అలాగే బస్సులు అవసరమైన వారు తమను సంప్రదిస్తే వెంటనే ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్ర మంలో డిపో సిబ్బంది సెక్యూరిటీ, గ్యారేజ్ సిబ్బంది పాల్గొన్నారు.

మెరకముడిదాంలో బాబు షూరిటీ - భవిష్యత్ గ్యారంటీ

జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కిమిడి నాగార్జున

విశాలాంధ్ర-మెరకముడిదాం: రాష్ట్రతెలుగుదేశం పార్టీ ఆదేశాలు మేరకు, జిల్లా టీడీపీ అధ్యక్షులు మండలం తెలుగుదేశం పార్టీ మెరకముడిదాం, గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం శనివారం జరిగింది. ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిధిగా జిల్లా తెలుగుదేశం అధ్యక్షులు కిమిడి నాగార్జున హాజరు అయ్యారు. ఇంటికి వెళ్లి బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కరపత్రాలును పంపిణీ చేసి కార్యక్రమం ప్రాదాన్యతను ప్రజలుకు వివరించారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ 2024లో టిడిపి జనసేనల సంయుక్త పార్టీ అధికారంలోకి వస్తే భవిష్యత్ గ్యారంటీ లోని అన్ని వాగ్దానాలును అమలు చేయటం తో పాటు మన రాష్ట్ర అభివృద్ధికి పురోగతికి సమన్వయం తో సమిష్టిగా పనిచేయటం జరుగుతుంది అని ఆయన అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న ఆరాచక పాలన జరుగుతుందని విమర్శించారు. ప్రజలు వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పటం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమం లో మండల దేశం పార్టీ అధ్యక్షులు టి సన్యాసినాయుడు,యువత అధ్యక్షులు చల్లా శ్రీరామ్, ప్రధాన కార్యదర్శి కె ధనుంజయ, ఉపాధ్యక్షులు పి సన్యాసినాయుడు, డాక్టర్ శివ, భాస్కర్ రాజు, కృష్ణరాజు పెందుర్తి సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

వైసిపితోనే గ్రామాల అభివృద్ధి : బడ్డుకొండ

విశాలాంధ్ర-నెల్లిమర్ల: వైసిపితోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. నెల్లిమర్ల మండలం జోగిరాజుపేటలో శనివారం రైతుభరోసా కేంద్రం, వెల్నెస్ సెంటర్ ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు మాట్లాడుతూ గ్రామాలలో కోట్లాది రూపాయలు వెచ్చించి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. సచివాలయ వ్యవస్థతో గడప వద్దే పాలన అందుతుందని అన్నారు. పారదర్శక పాలన వైసిపికే సాధ్యమన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ గదల సన్యాసినాయుడు, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి అంబళ్ల శ్రీరాములు నాయుడు, మండల శాఖ అధ్యక్షులు చనమల్లు వెంకటరమణ, వైస్ ఎంపీపీ సారిక వైకుంఠం, టూరిజం డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన కలెక్టర్

విశాలాంధ్ర-సీతానగరం: ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ నిశాంత్ కుమార్ శనివారం సీతానగరం మండలంలోని మరిపివలస రైతుభరోసాకేంద్రం వద్ద శనివారం ప్రారంభిం చారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో వినియో గించే పరికరాలను పరిశీలించారు. తూనిక యంత్రంపై ధాన్యం బస్తాను పెట్టి తూనికలను పరిశీలించారు. ధాన్యం తేమ శాతం తనిఖీచేశారు. ధాన్యం రవాణా లారీకి ఆయన స్తానిక ప్రజాప్రతినిదులను, జిల్లా వ్యవసాయ, సివిల్ సప్లై అధికారులతో కలిసి జెండాఊపి రవాణాకు శ్రీకారం చుట్టారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఖరీఫ్ 2023-24 సీజనుకు సంబంధించి జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభమైందన్నారు.జిల్లాలో185 రైతుభరోసాకేంద్రాలను ధాన్యం కొనుగోలుకేంద్రాలుగా గుర్తించడం జరిగిందని చెప్పారు. ప్రభుత్వంద్వారా ప్రతీధాన్యం గింజ కొనుగోలు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. రైతులు తాము పండిచిన ధాన్యం నాణ్యతా ప్రమాణాలకు లోబడి ఉన్నట్లు చూడాలని, దగ్గరలో ఉన్న రైతు భరోసా కేంద్రాలలో ధాన్యంను విక్రయించి ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరను పొందాలని ఆయన కోరారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ఆయన పిలుపునిచ్చారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను ధాన్యం సేకరణ సహాయ ఏజన్సీలకు అనుసంధానం చేశామన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. మద్దతుధరకంటే తక్కువకు విక్రయించవద్దు: ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యంను విక్రయించి ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరను పొందాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఒక క్వింటాకు ప్రభుత్వం సాధారణ రకంకు రూ.2183/- లు, గ్రేడ్-ఏ రకానికి రూ.2203/- లు నిర్ణయించిందని ఆయన చెప్పారు. ధాన్యము కొనుగోలుకు సంబంధించి రైతుల సందేహాల నివృత్తి, సమస్యల పరిష్కారానికి కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేశామన్నారు.ప్రతి రోజు ఉదయం 6గంటల నుండి రాత్రి 8గంటల వరకు పని చేస్తుందని చెప్పారు. జిల్లా కంట్రోల్ రూమ్ నంబరు 08963-293037, 7702003582 నేరుగా ఫోన్ చేసి సంప్రదిం చవచ్చని అన్నారు. రాష్ట్ర స్థాయి కంట్రోల్ రూమ్ నంబరు 1800-4251967, రాష్ట్ర స్థాయి టోల్ ఫ్రీ నంబరు 1967 కూడా పనిచేస్తున్నాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈకార్యక్రమంలో పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఎండేవుళ్ళ నాయక్, జిల్లా వ్యవసాయ అధికారి కె రాబర్ట్ పాల్, ఎంపిపి ప్రతినిది బలగ శ్రీరాములు, జెడ్పీటీసీ బాబ్జి, మండల వైఎస్ఆర్సీపి అధ్యక్షుడు బొంగు చిట్టిరాజు, మండల వ్యవసాయ సలహా సంఘం అధ్యక్షుడు పోల ఈశ్వరనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

గుజ్జువాయి పంచాయతీ లో బాబు ష్యూరిటీ...



విశాలాంధ్ర-కురుపాం: గిరిజన ప్రాంతాల్లో సమూల అభివృద్ధి తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమౌతుందని నియోజకవర్గ ఇన్చార్జి తోయక జగదీశ్వరి అన్నారు. శనివారం మండలంలో ని గుజ్జువాయి పంచాయతీ మంటికొండ , చిన్నంటిజోల డేరింగ్ పాడు, నేరేదుమనుగూడ ,మర్రిమానుగూడ గ్రామాల్లో బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు దేశం పార్టీ నూతన మ్యానిఫెస్టోలో అంశాలపై వివరించారు. గతంలో తెలుగు దేశం పార్టీ పాలనలో జరిగిన అభివృద్ధి తప్ప ఈ నాలుగున్నర ఏళ్ళ లో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మిగిలి పోయి గిరిజనులు సమస్యలు తో సహజీవనం చేస్తున్నారని అన్నారు. రాబోయో ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీ కి ఓట్లు వేసి అఖండ విజయం ఇవ్వాలని కోరారు. మాజీ సర్పంచ్ సుబ్బలక్ష్మి , క్లస్టర్ ఇంచార్జ్ రంజిత్ కుమార్ నాయక్ , యూనిట్ ఇంచార్జ్ నాగేశ్వరరావు ,గౌరీశంకర్ స్వామి ,యువరాజు భూతి ఇంచార్జ్ పత్తికి రమేష్ బిడ్డికభాస్కరరావు కార్యక్రమంలో పాల్గొన్నారు.

తుఫాను పట్ల అప్రమత్తంగా ఉండాలి

కలెక్టర్ నిశాంత్ కుమార్

విశాలాంధ్ర పార్వతీపురం టౌన్: తుఫాను పట్ల జిల్లా ప్రజలు అప్రమ త్తంగా ఉండాలని కలెక్టర్ నిశాంత్ కుమార్ కోరారు. ఈ మేరకు జిల్లా, మండల అధికారులతో జిల్లా కలెక్టర్ శు క్రవారం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటుచేయాలని ఆయన సూచించారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని ఆయన సూచించారు. అవసరం మేరకు ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని ఆయన పేర్కొన్నారు. పునరావాస కేంద్రాలలో ఆహార సరఫరాకు ఏర్పాట్లు ఉండాలని, ఎం.ఎల్.ఎస్ పాయింట్లు అనుసంధానం చేయాలని ఆయన ఆదేశించారు. మధ్యాహ్న వంట ఏజెన్సీలను సిద్ధం చేయాలని ఆయన అన్నారు. చిన్నారులు, వృద్దులు, గర్భిణీలు, బాలింతలను దృష్టిలో పెట్టుకొని వారికి అవసరమగు పాలు, బిస్కెట్లు, రొట్టెలు తదితర సామాగ్రిని సిద్దంగా ఉంచాలని ఆయన పేర్కొన్నారు. పంటలను కాపాడుకొనుటకు రైతాంగాన్ని అప్రమత్తం చేయాలని వ్యవసాయశాఖను అదేశించారు. గ్రామ రెవిన్యూ అధికారి, గ్రామ వ్యవసాయ సహాయకులను అప్రమత్తం చేయాలన్నారు. ఇప్పటికే కోసిన వరి పంట శనివారం సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. రోడ్లపై చెట్లు పడి పోయి రాకపోకలకు అంతరాయం ఏర్పడితే వెంటనే చెట్లను తొలగించుటకు అవసరమగు పరికరాలు, అందుకు కావలసిన మెషినరీ, కట్టర్స్, జె.సి.బిలు సిద్ధం చేసి తక్షణ చర్యలు చేపట్టుటకు వీలుగా వివిధ మండలాల్లో ఉంచాలని ఆర్ అండ్ బి, అగ్ని మాపక విపత్తుల శాఖను ఆదేశించారు. వరదలు మరింత తీవ్ర రూపం దాల్చి విద్యుత్ అంతరాయం కలిగే అవకాశం ఉంటే తాగు నీటి సరఫరాకు ఇబ్బంది లేకుండా ముందుగా టాంక్ లు నింపడం, జనరేటర్లను సిద్దంగా ఉంచడం చేయాలని ఆర్.డబ్ల్యు.ఎస్ అధికారులను ఆదేశించారు. ఆసుపత్రులలో విద్యుత్ అంతరాయం వలన చికిత్సలకు ఆటం కం లేకుండా ముఖ్యంగా అత్యవసర శస్త్ర చికిత్సలకు ఇబ్బంది కలగకుండా జనరేటర్లు, ఇన్వర్టర్లను సిద్ధం చేయాలని ఆయన ఆదేశించారు. విద్యుత్ సౌకర్యం తక్షణం పునరుద్ధరణకు సిబ్బంది, విడి పరికరాలు సిద్ధం చేయాలని ఆయన సూచించారు. విపత్తులు సంభవించే అవాశాలు ఉన్న ప్రదేశాలు గుర్తించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ రెవిన్యూ అధికారులను ఆదేశించారు. విపత్తుల పట్ల ప్రత్యేక శ్రద్ద వహించాలని రెవిన్యూ అధికారులను ఆదేశించారు. వర్షాలు కురిసే కాలంలో వివిధ సంఘ టనలు జరిగే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ప్రకృతి వైపరీత్యాల సమ యంలో నీట మునిగే గ్రామాలు, బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయే పరిస్థితులు గమనించాలని ఆయన చెప్పారు. వాతావరణ శాఖ హెచ్చరికలు మేరకు ప్రస్తుతం ఆగ్నేయ దిశగా నెల్లూరు దగ్గరలో ఉందని, వాయువ్య దిశగా పయనించే అవకాశం ఉందని తద్వారా రెండు, మూడు రోజుల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆయన అన్నారు.ఈ టెలీ కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ ఆర్ గోవింద రావు, జిల్లా రెవిన్యూ అధికారి జల్లేపల్లి వెంకట రావు, అదనపు ఎస్పీ డా ఓ దిలీప్ కిరణ్, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి బాలివాడ సత్యనారాయణ, జిల్లా వ్యవసాయ అధికారి కె. రాబర్ట్ పాల్, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎటు తీసుకుపోతారో విద్యాశాఖను... : పిఆర్టియు

విశాలాంధ్ర-బెలగాం: విద్యార్థుల అభ్యసన, టీచర్ల ధృవీకరణ తప్పనిసరని ప్రభుత్వం మౌఖిక ఆదేశాలు జారీ చేయడం తగదని పిఆర్టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు అమరపు సూర్యనారాయణ అన్నారు. కొంతమంది విద్యార్థులు చురుకుగా ఉండి అభ్యాసం చేస్తూ ఉంటారని, మరి కొంతమంది బుద్ధిమాంద్యం కలవారు ఎంత చెప్పినా అర్థం చేసుకోక అనుకున్న స్థాయిలో అభ్యసన సామర్థ్యాలను పొందలేరని, పాఠశాల నుండి ఇంటికి వెళ్ళాక తల్లిదండ్రుల పర్యవేక్షణ లేకపోవడం కూడా వారి వెనుకబాటుకు ప్రధాన కారణమని, విద్యార్థులు రాణించకపోతే ఉపాధ్యా యులను బాధ్యులను చేయడం తగదని సూర్యనారాయణ హితవు తెలిపారు. అసలు విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయులను బలిపశువులు చేయడానికి పన్నిన పన్నాగంలా ఉంది తప్ప, విద్యార్థుల మనోవికాసానికి దోహదపడేలా విద్యాశాఖ అధికారుల తీరు ప్రస్ఫుటంగా కనిపిస్తుందన్నారు. ఇలా అయితే ఉపాధ్యాయులు మానసికశోభకు గురై అనారోగ్యం పాలవ్వడం ఖాయమని సూర్యనారాయణ అన్నారు. ఇలాంటి నిర్ణయాలను వెనక్కి తీసుకోకపోతే ఉపాధ్యాయుల నుండి తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కోవలసి వస్తుందని హితవు పలికారు.

పెదభోగిలిలో రైతుల ధాన్యంను పరిశీలించిన జేసీ

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని పెదభోగిలగ్రామంలో రైతుల ధాన్యంను జాయింట్ కలెక్టర్ గోవిందరావు శనివారం పరిశీలించి నాణ్యత ప్రమాణాలు, తదితర అంశాలపై రైతులతో మాట్లాడారు. ధాన్యం సేకరించి గోనె సంచుల్లో నింపి ట్రక్కుల్లో లోడ్ చేసే ప్రక్రియను రైతు పల్లశ్రీను కళ్ళంలో పరిశీలించారు. ఈసందర్భంగా రైతులతో మాట్లాడి తుఫాను హెచ్చరికల కారణంగా భయట ధాన్యంను ఉంచుకోవద్దని త్వరితగతిన మిల్లుల కు తరలించాలని తెలిపారు. అలాగే మిల్లు వద్ద కూడా ఎటువంటి ఇబ్బంది లేకుండా ధాన్యం దింపించడం జరుగుతుందని తెలిపారు. అదే విధంగా గోనె సంచులు ఎక్కడయిన తక్కువ ఉంటే వెంటనే పంపించడం జరుగుతుందని, ఏమైనా చిరిగిన గోనె సంచులు వచ్చినఎడల వాటిని మరల వెనక్కి పంపించి కొత్తగోనె సంచులు పంపిస్తామన్నారు. ఈసందర్భంగా రైతులు ఏఏ రకాలు వేశారు, ఎంత దిగుబడి వచ్చిందనే విషయము అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి రాబర్ట్ పాల్, సివిల్ సప్లై డిఎం దేవుళ్ళ నాయక్, మండల వ్యవసాయ అధికారి అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీవో కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు

విశాలాంధ్ర-పార్వతీపురం: పార్వతీపురం రెవిన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం లో తుఫాను కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు రెవిన్యూ డివిజనల్ అధికారి కె హేమలత ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం నుండే కంట్రోల్ రూం పనిచేస్తుందన్నారు. కంట్రోల్ రూం 8500525011 ఫోన్ నంబరుతో పనిచేస్తుందని చెప్పారు. తుఫాను సమాచారాన్ని ప్రజలు పొందవచ్చని, గ్రామాల్లో పరిస్థితులను తెలియజేయవచ్చన్నారు. కంట్రోల్ రూంలో రేయింబవళ్లు విధుల నిర్వహణకు సిబ్బందిని నియమించామని ఆమె తెలిపారు.

ఇవిఎం పనితీరు పరిశీలించిన జేసీ కలెక్టర్

విశాలాంధ్ర-పార్వతీపురం: ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ (ఇవిఎం) పనితీరు ప్రదర్శన (డిమానిస్ట్రేషన్)ను జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం ప్రారంభించారు. ఇవిఎంలో ఓటువేసి అది ఏవిధంగా నమోదయిందో ఓటరు పరిశీలించుటకు వీటిని కలెక్టర్ కార్యాల యంతో సహా నియోజకవర్గాలో ఏర్పాటు చేశామని జాయింట్ కలెక్టర్ గోవిందరావు తెలిపారు.మొబైల్ ఇవిఎం డిమానిస్ట్రేషన్ కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేస్తున్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలు మేరకు ఇవిఎం డిమానిస్ట్రేషన్, మొబైల్ ఇవిఎం డిమానిస్ట్రేషన్ ఏర్పాటు జరిగింది. ప్రతి ఓటరు ఓటు వేసి తన ఓటు వేసిన గుర్తుకు పడిందా లేదా తనిఖీ చేసుకోవచ్చు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పనుల కోసం, సమావేశాల కోసం వస్తున్న ఓటర్లు తనిఖీ చేసుకుంటున్నారు. అటువంటి వ్యక్తులకు ఓటు వినియోగంపై అవగాహన కూడా కల్పిస్తున్నారు. శనివారం పలువురితో జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావు ముఖాముఖి మాట్లాడి ఓటు ప్రక్రియ ముఖ్యంగా ఇవిఎం ద్వారా ఓటు విధానాన్ని వివరించారు. ..

తుఫానుపై రైతులు అప్రమత్తంగా ఉండాలి

వ్యవసాయ అధికారి తిరుపతిరావు

విశాలాంధ్ర-పాచిపెంట: తుఫాను కారణంగా రేపటినుండి మూడు రోజులు పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులు పంటలను రక్షిం చుకునేందుకు తగు చర్యలను చేపట్టాలని వ్యవసాయ అధికారి కే తిరుపతి రావు అన్నారు .మోసూరు పాంచాలి గురువు నాయుడు పేట క్యారంగి తదితర గ్రామాలలో తుఫాను వర్షాలకు తీసుకోవలసిన ముందస్తు చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు. జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు అన్ని రైతు భరోసా కేంద్రాలలో గ్రామ వ్యవసాయ సహాయకులు రైతులను కలిసి కోసి ఉన్న వరి పంటలను కుప్పలు వేయించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ రైతులు పొలాలలో కోసి ఉన్న వరి పంటను కుప్పలు వేసుకోవాలని అలాగే వరి కోతలను మూడు రోజులపాటు వాయిదా వేసుకోవాలని నీటి నిల్వను తట్టుకోలేని మొక్కజొన్న మరియు పొగాకు పంటలకు దిగువ ప్రాంతంలో నీరు పోయే విధంగా చిన్న కాలువలను ఏర్పాటు చేసుకోవాలని రైతులకు సూచించారు.ఇప్పటికే వరి కొయ్యల లో అపరాలు జల్లిన పొలాల్లో కూడా మొలకలు కుళ్ళిపోకుండా డ్రైనేజీ కాలవ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు వర్షాలు తగ్గిన తర్వాత పత్తి మొక్కజొన్న వంటి పంటలలో తెగుళ్లు వచ్చే అవకాశం ఉన్నందున 500 గ్రాముల కాపరక్షక్ క్లోరైడ్ లేదా 200 గ్రాముల కార్బెండ జిమ్ పౌడర్ ను ఒక కేజీ మల్టీకే తో కలిపి పిచికారీ చేసుకుని 25 కిలోల యూరియా తో పాటుగా 15 కిలోల పొటాషియం మొక్కకి వేసుకోవడం ద్వారా అధిక వర్షాలు నుండి పంటలను రక్షించుకోవడమే కాకుండా స్థిరమైన దిగుబడిలు పొందొచ్చని తెలిపారు అలాగే అందరూ గ్రామ వ్యవసాయ సహాయకులు ఈ మూడు రోజులు పాటు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

ఓటర్ జాబితాలో ఓట్లు సరిచూసుకోండి...

విశాలాంధ్ర-కురుపాం : నేడు, రేపు.. రెండు రోజులు పాటు పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసామని ప్రజలు జాబితాలో సరిచూసుకోవాలని తహసీల్దార్ ఆర్. రమేష్ కుమార్ సూచించారు.ఓటర్ల జాబితాతో బి. ఎల్. ఓ లు అందుబాటులో ఉంటారనీ. ఓట్లు అవకతవకలు, చేర్పులు, మార్పులు పై మరోసారి చెక్ చేసుకునేందుకు అవకాశం ఇవ్వడంతో ఎవరిదైనా తప్పులు ఉంటే ఈ అవకాశాన్ని వినియోగించవలసిందిగా కోరుతున్నారు.

మాజీ సర్పంచ్ అప్పారావు కుటుంబానికి టీడీపీ అండ

టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొంప క్రిష్ణ

విశాలాంధ్ర-శృంగవరపుకోట: శృంగవరపుకోట మండలంలోని సంతగైరమ్మపేట గ్రామ మాజీ సర్పంచ్ గోగాడ అప్పారావు కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొంపక్రిష్ణ భరోసా ఇచ్చారు. గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మాజీ సర్పంచ్, ప్రస్తుత ఉప సర్పంచ్ గోగాడ అప్పారావు ఇటీవల మరణించారు. ఈ విషయం తెలుసుకున్న శృంగవరపుకోట నియోజకవర్గం యువనేత, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గొంప క్రిష్ణ మండల నాయకులతో కలిసి గ్రామానికి శనివారం వెళ్లి గోగాడ అప్పారావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం గోగాడ అప్పారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మీకు ఎంతటి కష్టం వచ్చినా మీ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జుత్తాడ రామసత్యం (ఎన్.కోట మండల పార్టీ సెక్రటరీ), గనివాడ సన్యాసినాయుడు (వినాయకపల్లి సర్పంచ్), బొబ్బిలి శ్రీను (పార్టీ ప్రెసిడెంట్), పెందుర్తి అప్పలసూరి, వంకల శ్రీనివాసరావు (యాదవ సంగం మండల అధ్యక్షులు) పాల్గొన్నారు.

బడ్జెట్ ను ఆమోదించిన మండల పరిషత్ సభ్యులు

-ఎంపీపీ అధ్యక్షతన సవరణ -అంచనా బడ్జెట్లపై అవగాహన

విశాలాంధ్ర-వేపాడ: మండల పరిషత్ సభ్యుల సమావేశంలో ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు అధ్యక్షతన 2023-24సంవత్సరానికి గాను బడ్జెట్ సవరణ,అంచనాలపై సభ్యులు ఆమోదించారు. రూ 8ల తలసరి గ్రాంటు, సీనరేజి గ్రాంటు, సర్ ఛార్జి ఆన్ స్టాంప్ డ్యూటీ లకు సంబంధించి 87లక్షల 60వేల 359రూపాయల అంచనా సవరణ బడ్జెట్ ను ప్రతిపాదించగా 90లక్షల 23వేల 170రూపాయల అంచనా బడ్జెట్ ను ప్రతిపాదించారు. పద్దుల వారీగా కేటాయించిన శాతం మేరకు 2023-24సవరణ బడ్జెట్ ప్రకారం 2024-25 సంవత్సరంలో అంచనా బడ్జెట్‌లో అంచనాల మేరకు 90లక్షల 23వేల 170 రూపాయలు ఖర్చుచేసే అవకాశం ఉంటుందని సభ్యులకు ఎంపీపీ వివరించారు. ఈ సమావేశంలో డీసీసీబీ చైర్మన్ చినరామునాయుడు, జడ్పీటీసీ ఎస్ అప్పారావు, వైస్ ఎంపీపీలు దాయిరి ముత్యాలమ్మ, అడపా ఈశ్వరరావు, మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ ఈర్లె సన్యాసినాయుడు, ఎంపీడీఓ పట్నాయక్ ఎంపీటీసీ సభ్యులు ఆకుల సత్యనారాయణ, పిల్లా లక్ష్మి, శానాపతి లక్ష్మి, గాడి గంగమ్మ, కో ఆప్షన్ సభ్యులు షేక్ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

కొత్తూరులో వికసిత్ భారత్ సంకల్పయాత్ర'

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ఎన్.కోట మండలం, కొత్తూరు గ్రామంలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎల్ఈడితో కూడిన రథం ద్వారా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గ్రామీణ ప్రాంత పేదలకు అందిస్తున్న కీలక పథకాలను గ్రామ ప్రజలకు విజువల్ ద్వారా తెలియజేశారు. అలాగే ఈ గ్రామంలో లబ్ధిదారులు పలు పథకాల ద్వారా పొందిన ప్రయోజనాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ యలమంచిలి ప్రసాద్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ పేదల పక్షపాతి అనడానికి ఇదే నిదర్శమన్నారు. బిజెపి నాయకులు డి. సూర్యరావు మాట్లాడుతూ రైతులకు ఆధునిక వ్యవసాయం అందించడానికి డ్రోన్ దీదీ యోజన పథకాన్ని 1261 కోట్ల రూపాయలతో నరేంద్ర మోడీ ప్రారంభించారని, ఈ పథకం ద్వారా దేశంలో ఉన్న 15వేల డ్వాక్రా మహిళా గ్రూపులకు ప్రయోజనం కలుగు తుందన్నారు. ఈ పథకం ద్వారా వీరికి ఏటా లక్ష రూపాయలు ఆదాయం వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమానికి కోఆర్డినేటర్ లోక్నాథ్, గ్రామ సర్పంచ్ గ్రామ కార్యదర్శి రవి, సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బందితో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఆడుదాం-ఆంధ్ర స్పోర్ట్స్ కిట్లు మండల పరిషత్ అధ్యక్షులు పంపిణీ

విశాలాంధ్ర-తెర్లాం: మండల పరిషత్ కార్యాలయం లో మండలంలో గల సచివాలయాలకు ఆడుదాం-ఆంధ్ర స్పోర్ట్స్ కిట్లను మండల పరిషత్ అధ్యక్షులు పంపిణీ చేశారు. మండల పరిషత్ అధ్యక్షులు చేతులమీదుగా అందించిన ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఎస్.రామకృష్ణ మాట్లాడుతూ పల్లెల్లో ప్రజల నైపుణ్యం వెలికితీసేందుకు మరియు వారిని ప్రోత్సహించడానికి క్రికెట్, కబడ్డీ, కో-కో, వాలీబాల్, బాడ్మింటన్ వంటి క్రీడలను నిర్వహిస్తున్న విషయం ముందుగా అన్ని పంచాయతీ, సచివాలయంల ద్వారా ప్రజలకు విషయం చేరవేయడం జరిగిందని తెలిపారు. ఈ ప్రోత్సహించబడుతున్న క్రీడలకు ప్రభుత్వం వారు క్రీడాసామాగ్రిని సెట్విజ్ ద్వారా మండలములకు సరఫరా జరిగిందని తెలిపారు. ఈ క్రీడలలో పాల్గొనడానికి రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరుగుతున్నందున యువత ఆసక్తి కనబరిచి పాల్గొనడానికి విరివిగా ఉదయం మరియు సాయంత్రం సమయములలో దండోరా వేయించాలని కార్యదర్శులకు ఆదేశములు జారీచేయడం జరిగింది.

నేడు శిష్టకరణం కుటుంబాల పిక్నిక్

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : పార్వతీపురం పరిసర ప్రాంత మండలాలైన, పార్వతీపురం, కొమరాడ, గరుగుబిల్లి, జియ్యమ్మవలస, కురుపాం, గుమ్మలక్ష్మీపురం మండలాలకు సంబంధించి శిష్టకరణం కుటుంబాల ఆత్మీయ కలయిక(పిక్నిక్)ను ఆ కుటుంబాల నాయకులు బెలగాం జయబాబు ఆధ్వర్యంలో ఆదివారం సీతారాంపురం తోటలో ఆర్టికల్చర్ కాలేజీ బస్సు స్టాప్ వద్ద నిర్వహిస్తున్నట్టు తెలిపారు. గత సంవత్సరం కంటే అధిక సంఖ్యలో 6 మండలాల బంధువులు కుటుంబ సపరివారంగా పాల్గొని ఈ పిక్నిక్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఆదివారం ఉదయం 8 గంటల నుంచి, సాయంత్రం 5 గంటల వరకు ఉంటుందని తెలిపారు. పిల్లలకు ఆటలు, పాటలు, డాన్స్, పోటీ కార్యక్రమాలతో పాటు వివాహ పరిచయ కార్యక్రమం కూడా నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కార్తీక మాసం పురష్కరించుకుని, వనసమారాధనలో భాగంగా ఈ కార్యక్రమం ఏటా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

రసాయనిక పరిశ్రమల్లో ప్రమాదాల నివారణకు ముందస్తు భద్రత చర్యలు చేపట్టాలి : కలెక్టర్ నాగలక్ష్మి

విశాలాంధ్ర-విజయనగరం: జిల్లాలో ప్రమాదకర రసాయనాలను నిల్వచేసే పరిశ్రమల ద్వారా విపత్తులు సంభవించకుండా ఆయా పరిశ్రమలు తగిన భద్రత చర్యలు చేపట్టాలని జిల్లా స్థాయి విపత్తుల నిర్వహణ కమిటీ ఛైర్మన్, జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఆదేశించారు. ప్రమాదకర రసాయనాలు నిల్వచేసే లేదా వాటిని వినియోగించే పరిశ్రమల వల్ల జరిగే ప్రమాదాల నివారణకు ఏర్పాటైన జిల్లా (క్రైసిస్ గ్రూప్) విపత్తుల నిర్వహణ కమిటీ తొలి సమావేశం శనివారం జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి అధ్యక్షతన కలెక్టర్ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయా రసాయనిక పరిశ్రమల్లో ప్రమాదాలు జరగకుండా చేపట్టాల్సిన భద్రత చర్యలు, ప్రమాదాలు జరిగిన వెంటనే వివిధ ప్రభుత్వ శాఖలు, పరిశ్రమలు చేపట్టాల్సిన సహాయక చర్యలపై చర్చించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమల ఆవరణలో జరిగే ప్రమాదాలకు సంబంధించి ఆయా పరిశ్రమలు ఎలాంటి చర్యలు చేపడుతున్నాయో వాటి ప్రణాళికలను నెలాఖరులోగా జిల్లా స్థాయి కమిటీకి అందజేయాలని ఆదేశించారు. ప్రమాదకర రసాయనాలను ట్యాంకర్ల ద్వారా రవాణా చేసే టపుడు తగిన భద్రత నియమాలు పాటించేలా రవాణాశాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. రసాయనాలు తీసుకువెళ్లే ట్యాంకర్లు మార్గమధ్యంలో తమకు తోచిన ప్రదేశంలో నిలిపివేయకుండా, వాటిని నిలిపిన ప్రదేశం, ఆయా రసాయనాలకు సంబంధించిన సమాచారం సమీపంలోని పోలీసు, ఫైర్ తదితర శాఖల అధికారులకు తెలియజేసేలా స్పష్టమైన నిబంధనలు రూపొందించాలన్నారు. ఆయా వాహనాలకు ప్రమాదం జరిగినపుడు దానివల్ల ఆ సమీప ప్రాంతంలోని వారికి సమస్యలు లేకుండా చూసేందుకు హెచ్చరిక వ్యవస్థలు కూడా ఏర్పాటు చేయాల్సి వుందన్నారు. రసాయనిక పరిశ్రమల్లో ప్రమాదాలు జరిగే సమయంలో వివిధ ప్రభుత్వ శాఖలు, ఆయా పరిశ్రమలు ఎలాంటి చర్యలు చేపట్టాలనే అంశంపై అవగాహన, సన్నద్ధత కోసం ఈనెల 21న మాక్ డ్రిల్ నిర్వహించాలని కలెక్టర్ ఆదేవించారు. మైలాన్ పరిశ్రమలో దీనిని నిర్వహించే ఏర్పాట్లు చేస్తున్నట్టు డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ నారాయణ తెలిపారు. ఆయా రసాయనిక పరిశ్రమల సమీప గ్రామాల ప్రజలకు ప్రమాదాలు జరిగే సమయంలో ఏవిధంగా వ్యవహరించాలనే అంశంపై, తమ స్వీయరక్షణతో పాటు తమ ప్రాంత ప్రజల రక్షణ ఏవిధంగా చేపట్టాలనే అంశంపై శిక్షణ ఇవ్వాలన్నారు. విశాఖలోని సివిల్ డిఫెన్స్ విభాగం ద్వారా ప్రజలకు యీ అంశాలపై శిక్షణ ఇచ్చేందుకు సిద్ధంగా వున్నట్టు సివిల్ డిఫెన్స్ డిప్యూటీ కలెక్టర్ పద్మలత చెప్పారు. పరిశ్రమల్లో ప్రమాదాలు జరిగేటపుడు పరిసర గ్రామాల వారికి, సమీపంలోని పోలీస్, ఫైర్ స్టేషన్లలో అప్రమత్తం చేసే హెచ్చరిక వ్యవస్థ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జిల్లా రెడ్‌క్రాస్ సంస్థ వలంటీర్లకు ప్రథమ చికిత్స అందించడంలో శిక్షణ ఇచ్చి అత్యవసర సమయాల్లో వీరి సేవలు వినియోగించుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా ఫ్యాక్టరీల్లో రసాయనాలతో పార్క్ చేసిన ట్యాంకర్లను వెంటనే తరలించేందుకు వీలుగా అత్యవసర గేటును అదనంగా ఏర్పాటు చేయాలని కలెక్టర్ చెప్పారు. జిల్లాలో అత్యంత ప్రమాదకర రసాయనాలు నిల్వచేసే పరిశ్రమలు లేవని, అయితే ప్రమాదకర రసాయనాలు నిల్వచేసే ఫ్యాక్టరీలు పది వరకు వున్నట్టు డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ జి.వి.వి.ఎస్.నారాయణ చెప్పారు. వీటిలో ఎనిమిది పరిశ్రమలు ప్రమాదాలు జరిగినపుడు హెచ్చరించే సెన్సర్ వ్యవస్థలు కలిగివున్నాయని, మరో రెండు పరిశ్రమల్లో ఏర్పాటు కావలసి వుందని వివరించారు. అవి ఏర్పాటు కావలసి వున్న రాజాంలోని వెంకటశ్రీనివాస, సీతారామ ఆయిల్ మిల్స్‌లో నెలరోజుల్లోగా ఏర్పాటు చేయించాలని కలెక్టర్ చెప్పారు. ఈ సమావేశంలో శ్రీకాకుళం జిల్లా డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ రాంబాబు, జిల్లా ఫైర్ ఆఫీసర్ రాంప్రకాష్, విశాఖలోని జాయింట్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ జె.శివశంకర్ రెడ్డి, కాలుష్య నియంత్రణ మండలి ఇ.ఇ. సరిత, రవాణాశాఖ అధికారి రమేష్, ప్రకృతి విపత్తుల నివారణ సంస్థ డి.పి.ఎం. రాజేశ్వరి, డి.ఎం.హెచ్.ఓ. డా.భాస్కరరావు, రెడ్ క్రాస్ జిల్లా ఛైర్మన్ ప్రసాదరావు, వివిధ పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు.

వైఎస్సార్ క్రాంతి పథం సిబ్బందితో జిల్లా పథక సంచాలకులు సమీక్ష..

విశాలాంధ్ర-శృంగవరపుకోట: వైయస్సార్ క్రాంతి పథం జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ పథక సంచాలకులు కళ్యాణ్ చక్రవర్తి ఆధ్వర్యంలో జామి, గంట్యాడ ఎస్ కోట మండలాల వైయస్సార్ కాంతి పదం సిబ్బందితో సమీక్ష సమావేశం జరిగింది. శృంగవరపుకోట మండల పరిషత్ సమావేశ మందిరంలో సమీక్ష నిర్వహించారు. స్వయం సహాయక సంఘ సభ్యులకు అమలు చేస్తున్న పథకాలు వైయస్సార్ చేయూత, జీవనోపాదులు నమోదు, ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం, ప్రధానమంత్రి ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ఎంటర్ప్రైజెస్ పథకం, జగనన్న తోడు, పెరటి కోళ్ల పెంపకం, పెరటి తోటల పెంపకం, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు, స్వయం సహాయ సంఘాల గ్రేడింగ్, స్వయం సహాయక సంఘాల సభ్యులు యొక్క జెండర్ సమస్యలు, రైతు ఉత్పత్తిదారుల సంఘాలు ఏర్పాటు , రైతు ఉత్పత్తిదారుల సమైక్యల ఏర్పాటు , స్వయం సహాయక సంఘాలకు మంజూరైన వైయస్సార్ ఆసరా ద్వారా ఏర్పాటు చేసుకున్న జీవనుపాదులు గూర్చి ,గ్రామైక సంఘాల గ్రేడింగ్, స్త్రీనిధి, ఉన్నతి, సామాజిక పెట్టుబడి నిధి, స్వయం సహాయక సంఘాలకు 0 వడ్డీకే రుణాలు ప్రగతి మరియు రుణాలు మంజూరు మరియు వాటి వసూళ్లు గూర్చి, స్వయం సహాయక సంఘాలు, గ్రామ సంఘాల స్వయం సమృద్ధి గూర్చి, మొదలుకు అంశాలపై సిబ్బందితో సమీక్ష నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ వైయస్సార్ క్రాంతి పదం అదనపు పథక సంచాలకులు సావిత్రి, శృంగవరపుకోట ఏరియా కోఆర్డినేటర్ ఎస్ ఆదయ్య, జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్స్ జయ శ్రీ, బంగారమ్మ, బి.రవికుమార్, లక్ష్మనాయుడు, స్త్రీనిధి అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఉమామహేశ్వరరావు, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఐటీ యాంకర్ పర్సన్ సౌజన్య, శృంగవరపుకోట మండల మహిళా సంఘం అధ్యక్షురాలు కే.సత్యవతి జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఏపిఎంలు గీత, వెంకటరమణ, ఏపిఎం అనురాధ, మూడు మండలాల ఏపిఎంలు గంట్యాడ ఏపిఎం వి.శ్రీనివాస్, జామి ఎపిఎం మధు మహేష్, ఎస్.కోట ఏపిఎం సురేష్ కుమార్, మూడు మండలాల కమ్యూనిటీ కోఆర్డినేటర్లు, గ్రామ సంఘ సహాయకులు (వివో ఏలు), వైయస్సార్ క్రాంతి పదం సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్ఎస్ఏ అధికారులకు కనికరం లేదా? : పిఆర్టియు

విశాలాంధ్ర-బెలగాం : ఆగస్టు నెల నుండి సర్వశిక్ష అభియాన్ పథకంలో, కెజిబివి విద్యాలయాల్లో పనిచే యుచున్న ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బందికి మండల రిసోర్స్ కేంద్రంలో పనిచేయుచున్న క్లస్టర్ రిసోర్స్ పర్సన్లకు ఇంతవరకు జీతాలు చెల్లించకపోవడం దారుణమని పిఆర్టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు అమరపు సూర్యనారాయణ ప్రభుత్వాన్ని నిలదీశారు. అసలే తక్కువ జీతాలు, అంతలో జీతాలు అందకపోవడం కుటుంబాలను ఎలా పోషించ గలుగుతారో ఎస్ఎస్ఏ అధికారులకు అర్ధంకాకపోవడం విచారకరమని అన్నారు. నాలుగు నెలలు పైబడిన ఇంతవరకు వారి జీతాల గురించి కనీస సమాచారం లేకపోవడం బాధాకరమని, ప్రభుత్వానికి చిరుఉద్యోగుల పట్ల ఉన్న నిబద్ధత ఎటువంటిదో అర్థమవుతుందన్నారు. నాలుగవ తేదీన రాష్ట్రమంతా ఎస్ఎస్ఏ పరిధిలో పనిచేయుచున్న ఉద్యోగులు సామూహిక సెలవు పెట్టడం విచారకరమని సూర్యనారాయణ తెలిపారు. ఈ ఉద్యోగులు అప్పుల బారిన పడి ఇబ్బందులు ఎదుర్కోకముందే జీతాలు ఇవ్వాలని ఎస్-ఎస్ఏ అధికారులను డిమాండ్ చేస్తున్నామని సూర్యనారాయణ తెలిపారు. ఫ్రెండ్లీ ప్రభుత్వం అని చెప్పి ఉద్యోగులను ఇలా బాధలకు గురి చేయడమేమిటిని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధినేతలు అధికారులు జీతాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ..

8వ తేదీ నుండి అంగన్వాడీ సెంటర్లకు తాళాలు



విశాలాంధ్ర-గజపతినగరం: అంగన్వాడీ సమస్యలు పరిష్కారం చేయాలని ఈనెల 8వ తేదీ నుండి అంగన్వాడి సెంటర్లకు తాళాలు వేస్తున్నట్లు ప్రాజెక్ట్ అధ్యక్షులు ఎం సుభాషిని మరుపల్లి సెక్టార్ లీడర్ నారాయణమ్మ లు శనివారం విలేకరులకు తెలియజేశారు అందులో భాగంగా గజపతినగరం మండలంలోని తుమ్మకాపల్లి మధుపాడు గ్రామంలో లబ్ధిదారులతో సమావేశం పెట్టి కరపత్రాలు విడుదల చేస్తూ మేము చేస్తున్న సమ్మెకు మద్దతు ఇవ్వాలని కోరారు అలాగే ఒకటవ తేదీ నుంచి 5వ తేదీ వరకు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియజేస్తూ విధులు నిర్వహిస్తున్నామన్నారు కనీస వేతనం 26,000 ఇవ్వాలని తెలంగాణ కంటే జీతం పెంచాలని మెయిన్ సెంటర్లుగా మారుస్తూ ప్రమోషన్లు ఇవ్వాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం గ్రాడ్యుటి అమలు చేయాలని పలు సమస్యల పైన ఈ నెల 8 నుండి అంగన్వాడి సెంటర్లకు తాళాలు వేసి సమ్మెకు సిద్ధమని అన్నారు.

బాధిత కుటుంబీకుల్ని ఎమ్మెల్యే శంబంగి పరామర్శ

విశాలాంధ్ర-తెర్లాం: మండలం రంగప్ప వలస గ్రామపంచాయతీ తమయ్య వలస గ్రామంలో శుక్రవారం రాత్రి 8:30 సమయంలో గ్యాస్ లీక్ అయ్యి నిమ్మకాయల అంకమ్మ పూరిల్లు కాలి పోయింది, ఈ విషయం తెలిసి స్థానిక ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు సంఘటనా స్థలం చేరుకొని పరిశీలించి స్థానిక ఎమ్మార్వో, డిప్యూటీ తాసిల్దార్ గారిని తక్షణమే ప్రభుత్వం నుంచి వచ్చిన రాయితీలు, ఇల్లు మంజూరు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శనపతి రాంబాబు,వైఎస్ ఎంపీపీ చేపేన సత్యనారాయణ, ఎక్స్ సర్పంచ్ బాడంగి వెంకటస్వామి, పనుకువలస సర్పంచ్ చందక సత్యనారాయణ, గదబవలస ఎంపిటిసి గిరి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. ఎమ్మెల్యే గారు వెంటనే స్పందించినందుకు బాధితులు మరియు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

ఓటర్ జాబితాను పరిశీలించిన రాజకీయ పార్టీ నేతలు

విశాలాంధ్ర-గజపతినగరం : గజపతినగరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం పోలింగ్ బూత్ లో బిఎల్ఓ వద్ద ఓటర్ జాబితాను రాజకీయ పార్టీ నేతలు అట్టాడ లక్ష్మీనాయుడు తెలుగుదేశం మునకాల జగన్నాధ రావు జనసేన పార్టీల వారు పరిశీలించారు ఈ కార్యక్రమంలో బి ఎల్ వో లు పాల్గొన్నారు.

కుల వృత్తుల వారిని ఆర్థికంగా ఆదుకోవడమే బిజెపి లక్ష్యం

విశాలాంధ్ర-గజపతినగరం: కుల వృత్తుల వారిని ఆర్థికంగా ఆదుకోవడమే బిజెపి లక్ష్యం జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు దంతినాడ అప్పలాచారి అన్నారు శనివారం గజపతినగరం లోని పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రతి మండలానికి ముగ్గురు వంతున కమిటీ వేయడం జరిగిందన్నారు పోలింగ్ కేంద్రాల్లో లబ్ధిదారులకు దరఖాస్తులు అందజేయాలని సూచించారు అనంతరం జిల్లా ఉపాధ్యక్షులు దేవర ఈశ్వరరావు మాట్లాడుతూ కుల వృత్తుల వారిని ఆర్థికంగా ఆదుకోవడానికి నరేంద్ర మోడీ నాయకత్వాన ప్రధానమంత్రి విశ్వకర్మ కౌశల్ సామాన్ యోజన పథకం ద్వారా లబ్ధిదారులకు లబ్ధి చేకూర్చాలని సూచించారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఆరిశెట్టి ఏడుకొండలు తిరుపతి చింతపల్లి అప్పారావు దత్తిరాజేరు మండల ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు కె. అప్పలనాయుడు పాల్గొన్నారు.

అంగన్వాడీ కమిటీ సభ్యులకు శిక్షణ



విశాలాంధ్ర-భోగాపురం: ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో గల భోగాపురం, డెంకాడ, మండలాల్లో ఉన్న 107 అంగన్వాడీ కేంద్రంలో మౌలిక వసతుల మెరుగుపరుచుటకు నాడు నేడు కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది.ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో అంగన్వాడీ కేంద్రాలు అభివృద్ధి చేయుటకు కమిటీ ఏర్పాటుచేశారు. జిల్లా విద్యాశాఖ అధికారి రామలింగేశ్వర్ రెడ్డి, జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ సాధికారిక అధికారి బి శాంత కుమారి, విద్యాశాఖ ఏపీవో గోపీచంద్ ఆధ్వర్యంలో అంగన్వాడి కమిటీ సభ్యులకు శనివారం భోగాపురం ఐసిడిఎస్ కార్యాలయంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భోగాపురం సిడిపిఓ ఎస్తేరు రాణి, ఏసి డిపిఓ, తవిటి నాయుడు, మూడు మండలాలకు చెందిన ఏఈలు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సూపర్వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సీతంలో జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవ వేడుకలు



విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : స్థానిక గాజులరేగ పరిధి లో గల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గాయత్రి విద్యా సంస్థల విశ్రాంత ప్రొఫెసర్ ఏ. కామేశ్వర రావు ముఖ్య అతిథిగా విచ్చేశారు.ఆయన విద్యార్థులను ఉద్దేశిస్తూ, మెరుగైన ప్రపంచం కోసం కీలక సవాళ్లను ఎదుర్కొంటూ కాలుష్యాన్ని తగ్గించడానికి మార్గాలను కనుగొనడం,పర్యావరణ పరిరక్షణ, మొదలుగు విషయాల గురించి అవగాహన కల్పించారు.సీతం డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణరావు, ఇటువంటి అవగాహన కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ కాలుష్య నియంత్రణ మార్గాలను అన్వేషించాలని, కాలుష్యరహిత సమాజం కోసం తమవంతు కృషి చేయాలని విద్యార్థులను కోరారు. సీతం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి. రామమూర్తి మాట్లాడుతూ విద్యార్థులు నూతనంగా ఆలోచించి దేశాభివృద్ధికి దోహదపడేలా కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సివిల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డాక్టర్ జి. రవికిషోర్, ఇతర అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

పుణ్యక్షేత్ర యాత్రను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-బెలగాం : ఇండియన్ రైల్వే బారత్ గౌరవ్ యాత్ర కార్యక్రమంలో భాగంగా ఈనెల 9వ తేదీ నుంచి 17వ తేదీ వరకు ఇండియన్ రైల్వే కేటరింగ్ అండ్ టూరిజం కార్పోరేషన్ చేపట్టే పుణ్యక్షేత్ర తీర్ధయాత్రను సద్వినియోగం చేసుకోవాలని, ఐఆర్సిటిసి ఏరియా మేనేజర్ చంద్రమోహన్ కోరారు. ఈమేరకు శనివారం పార్వతీపురం (బెలగాం) రైల్వే స్టేషన్ వద్ద భారత్ గౌరవ్ రైలు యాత్రకు సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారతదేశంలోని పుణ్యక్షేత్రాలను భక్తులకు చూపించాలనే లక్ష్యంతో ఇండియన్ రైల్వే సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న ఐఆర్సిటిసి సంకల్పించిందన్నారు. డిసెంబరు 1వ తేదీన సికింద్రాబాద్ లో బయలుదేరిన పుణ్యతీర్ధ ఎక్స్ ప్రెస్ రైలు అదే రోజు పెందుర్తి రాత్రి 11.30నిమిషాలకు చేరుకోవడం, అక్కడ నుంచి నేరుగా విజయనగరం రాత్రి 12.15నిమిషాలకు చేరుకుంటుందన్నారు. జిఎస్టీతో కలిపి స్లీపర్ క్లాస్ ఒక్కరికి రూ.15, 200, పిల్లలకు (5 నుంచి 11 ఏళ్లలోపు వారికి) రూ. 14,200లు, థర్డ్ ఎసి ఒక్కరికి రూ.24 వేలు పిల్లలకు రూ.22 900లు, సెకండ్ ఏసీ ఒక్కరికి రూ.31,500లు, పిల్లలకు రూ.30,100లు చార్జీ చేయడం జరుగుతుందన్నారు. 8రాత్రులు, 9రోజులు ప్రయాణమని అల్పాహరంతో పాటు భోజన వసతి (మధ్యాహ్నం, రాత్రి) వాహన సౌకర్యాలను ఐఆర్సిటిసి కల్పించడం జరుగుతుందన్నారు. ఈ తీర్థయాత్ర స్పెషల్లో పూరి జగన్నాథ్, గయ, విష్ణుపాద, వారణాశి కాశీ విశ్వేశ్వర స్వామి, కాశీ అన్నపూర్ణ, విశాలాక్షీ, అయోధ్య రామజన్మభూమి, ప్రయోగరాజ్, త్రివేణి సంగమం, హానుమాన్ ఆలయాల దర్శనం చేయించడం జరుగుతుందన్నారు. అలాగే స్టేషన్ నుంచి ఏ దేవాలయానికి చేరుకోవాలన్నా ప్రయాణీకులకు ఏసీ లేదా నాన్ ఏసీ ఏది బుక్ చేసుకుంటే ఆబస్సుల్లో తీసుకువెళ్లడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం రైల్వేస్టేషన్ సూపరెంటెండెంట్ పి. శ్రీనివాసరావు, ఐఆర్సిటిసి ఏరియా సూపర్ వైజర్ సాయి ప్రసాద్ పాల్గొన్నారు.

కడకొండలో హోరెత్తిన బాబు ష్యూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ

ఎస్ కోట నియోజకవర్గ ఇంఛార్జ్ కోళ్ళ లలిత కుమారి

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని వావిలపాడు పంచాయతీ శివారు కడకొండ గ్రామంలో శృంగవరపుకోట ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని హెూరెత్తించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వమేనని తెలుగుదేశం ప్రభుత్వంలో వచ్చే పథకాలని గ్రామస్తులకు వివరించారు. అలాగే చంద్రబాబు నాయుడు విడుదల చేసిన మేనిఫెస్టో కరపత్రాలను ప్రతి ఇంటికి అందించి అందులోని అంశాలు వివరించారు.ఆడబిడ్డ నిధి కింద 18 సంవత్సరాలు దాటిన ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు.తల్లికి వందనం పథకం క్రింద ప్రతి ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే అంతమందికి ఏడాదికి రూ.15 వేలను ఖాతాల్లో జమ చేస్తారని దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తారని,ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం. ప్రతి ఇంటికి కుళాయి ద్వారా సురక్షిత మంచినీటి సరఫరా,అన్నదాత పథకం ద్వారా ప్రతి రైతుకు ఏడాదికి రూ.20 వేలుఆర్థిక సహాయం,యువగళం నిధి కింద ప్రతి నిరుద్యోగికి నెలకు రూ.3వేలు,బీసీలకు రక్షణ చట్టం తెచ్చి అన్ని విధాల వారికి అండగా నిలుస్తామని, పూర్ టు రిచ్ పథకం ద్వారా పేదలను సంపన్నులుగా మార్చే కార్యక్రమాలు చంద్రబాబు నాయుడు చేయడం జరుగుతుందన్నారు. అనంతరం ప్రభుత్వానికీ, ముఖ్యమంత్రికీ వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రతీ క్లస్టర్, యూనిట్, బూత్ కన్వీనర్ల పరిధిలో ఉన్న ఓటరు జాబితాలను పరిశీలించి దొంగ ఓట్లను గుర్తించాలని, టీడీపీ సానుభూతిపరుల ఓట్లను తొలగిస్తే, వాటిని మరల చేర్పించాలని సూచించారు. కొత్త ఓట్లపైన ప్రత్యేకంగా దృష్టి సారించాలని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు సూచించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాం ప్రసాద్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కొట్యాడ రమణమూర్తి,ఉపాధ్యక్షులు పోతల వెంకటరమణ, మాజీ ఎంపీపీ దాసరి లక్ష్మీ, గ్రామ మాజీ ఉప సర్పంచ్ గుంటపల్లి దేముడు నాయుడు, నాయకులు లాలం అర్జున రావు,గండి గోవింద నాయుడు, వేచలపు ముత్యాల నాయుడు, గ్రామ టిడిపి, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ యువత, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

గుడి నిర్మాణానికి మాజీ ఎమ్మెల్యే కోళ్ల

ఆర్థిక సహాయం : రూ.30వేలు అందజేత

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని వావిలపాడు పంచాయితీ శివారు కడకొండ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ముత్యాలమ్మ గుడి నిర్మాణానికి శృంగవరపుకోట ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి రూ.30 వేలను తన వంతు ఆర్థిక సహాయంగా అందించారు.ఈ మేరకు గ్రామానికి చెందిన పెద్దలు చీపురు దేముడు, ఇరిట ఎరకన్న దొర, గోపాలుడు ఈశ్వరరావు తదితరులు హర్షం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాం ప్రసాద్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కొట్యాడ రమణమూర్తి, ఉపాధ్యక్షులు పోతల వెంకటరమణ, మాజీ ఎంపీపీ దాసరి లక్ష్మీ, వావిలపాడు మాజీ ఉప సర్పంచ్ గుంటపల్లి దేముడు నాయుడు. టిడిపి నాయకులు లాలం అర్జున రావు,అక్కిరెడ్డి వెంకటరమణ, వావిలపాడు గ్రామ టిడిపి సీనియర్ నాయకులు గండి గోవింద, వేచలపు ముత్యాల నాయుడు, టిడిపి, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, రైతులు, యువత, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

కునాయవలసలో నూతన భవనాలు ప్రారంభం

విశాలాంధ్ర-తెర్లాం: మండలం కునాయవలస గ్రామంలో శనివారం రైతు భరోసా కేంద్రం, వైఎస్ఆర్ విలేజ్ క్లినిక్ నూతన భవనాలను జెడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు శంబంగి వెంకట చిన అప్పలనాయుడు, అలజంగి జోగారావులు ప్రారంభోత్సవం చేశారు. అనంతరం తెర్లాం మండలం గంగన్నపాడు గ్రామానికి చెందిన చీమల చంద్రశేఖర్, పెదపెంకి గ్రామానికి చెందిన అలజంగి వెంకటే శ్వరరావు అనే వికలాంగులకు జిల్లా పరిషత్ నిధుల నుంచి మోటర్ ట్రై స్కూటర్లను అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరులు శంబంగి వేణు, ఎంపీపీ నర్సుపల్లి ఉమాలక్ష్మి, జడ్పిటిసి ప్రతినిధి గర్భాపు రామారావు, వైస్ ఎంపీపీ సత్యనారాయణ, ఏఎంసీ ఛైర్మన్ బొమ్మి శ్రీనివాసరావు, సర్పంచ్ విజయబాబు, మండలంలో గల ఎంపిటిసిలు, సర్పంచులు, మండల అధికారులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్ కు గ్యారంటీ- ఇదిబాబు గ్యారంటీ

విశాలాంధ్ర- పార్వతీపురం రూరల్/ పార్వతీపురం: పార్వతీపురం పట్టణంలోని పలువార్డులలో,మండలంలోని పలుగ్రామాల్లో భవిష్యత్‌కు గ్యారంటీ-ఇది బాబు గ్యారంటీ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. అన్ని వార్డులలో, అన్ని గ్రామాల్లో కార్యక్రమాన్ని టీడీపీ నాయకులు, క్లస్టర్ ఇంచార్జిలు తదితరులు లక్ష్యాలు నెరవేర్చేందుకు కృషి చేస్తున్నట్లు నియోజక వర్గ ఇంచార్జి విజయ్ చంద్ర తెలిపారు.ఈకార్యక్రమంలలో మాజీ ఎమ్మెల్యే చిరంజీవులు, మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీదేవి, గొట్టాపు వెంకటనాయుడు, బార్నాల సీతారాం, నారాయణరావు, గౌరు నాయుడు డాక్టరు భానుప్రసాద్, గుంట్రెడ్డి రవికుమార్, మజ్జి వెంకటేష్,పోల సత్యనారాయణ, కోల మధు, బోను దేవీచంద్ర మౌళి,గోర్జీచంద్రమౌళి, కొల్లి తిరుపతిరావు, రౌతు వేణుగోపాల నాయుడు, అక్కేన శివ కుమార్, గొంగాడ రామ్మూర్తి, జాగాన రవి, బంకపల్లి శివ, దువ్వాన సింహాచలం, వాటక రామారావు, బుడితి శ్రీరాములు, అమరాపు రామకృష్ణ, తాన్నతిరుపతి రావు, దువ్వాన సింహాచలం, బసవ ఉమా శంకర్, బసవధర్మ, గొబ్బూరు శంకర రావు, డోల్లు శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

424 కేజీల గంజాయి పట్టివేత..

అదుపులో నిందితుడు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : శృంగవరపుకోట మండలంలోని కిల్తంపాలెం పంచాయతీ నవోదయ విద్యాలయం వద్ద బోల్తాపడిన బోలేరో వాహనంలో తరలిస్తున్న 424కేజీల గంజాయితో పాటు ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఈబీ ఏఎస్పీ వెంకటరావు తెలిపారు. శనివారం స్థానిక ఎస్ఈబీ కార్యాలయం వద్ద సిఐ ఎస్.ధర్మారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ శుక్రవారం రాత్రి విశాఖ జిల్లా నుంచి గంజాయి వస్తుందన్న సమాచారంతో ఎస్ఈబీ, అబ్కారీశాఖలను అప్రమత్తం చేశామన్నారు. అయితే వీరి పహారా సమయంలో గంజాయి తరలిస్తున్న వాహనాన్ని ఆపినా ఆపకుండా వెళ్లడంతో సదరు వాహానాన్ని వెంబడించగా ఈ వాహానం అదుపుతప్పి నవోదయ విద్యాలయం వద్ద బోల్తా కొట్టిందన్నారు. తరలిస్తున్న అల్లూరి సీతారామరాజు జిల్లా, అరకు మండలం సంపి గ్రామానికి చెందిన కొర్ర రమేష్ ను అదుపులోకి తీసుకోవడంతో పాటు ఇందులో వున్న 424కేజీల గంజాయిని స్వాదీనం చేసుకున్నామన్నారు. త్వరలో వారిని పట్టుకుంటామన్నారు. గంజాయి రవాణా అడ్డుకున్న అదికారులు, సిబ్బందిని ఏఎస్పీ అభినందించారు. ఈ ఆపరేషన్లో తమకు సహాకరించిన సివిల్ పోలీసులకు అభినందనలు తెలిపారు.

కళ్యాణ వేంకటేశ్వరుని ఆలయానికి భక్త సందోహం

విశాలాంధ్ర-జామి: మండలంలోని కుమరాం లోని శ్రీకళ్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయానికి భక్తులు శనివారం అధికసంఖ్యలో తరలివచ్చారు. కార్తీక మాసం కావడంతో భక్తుల రద్దీ ఎక్కువ యింది. స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేసారు. తెల్లవారు జామునుంచి ప్రత్యేక పూజలు ప్రారంభించారు. భక్తులకు ఎటు వంటి ఇబ్బందులు లేకుండా దర్శనానికి ఆలయ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది.

మురళీమోహన్ సేవలు అభినందనీయం

డిఐపిఆర్ఓ డి.రమేష్



విశాలాంధ్ర -విజయనగరం టౌన్: జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖలో పబ్లిసిటీ అసిస్టెంట్ గా పనిచేసిన బి.మురళీమోహన్‌రావు చేసిన సేవలు అభినందనీయమని, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖాధికారి డి.రమేష్ కొనియాడారు. జిల్లాలో పబ్లిసిటీ అసిస్టెంట్ గా పనిచేస్తూ, ఎవిఎస్‌గా ఉద్యోగోన్నతి పొంది శ్రీకాకుళం జిల్లాకు బదిలీపై వెళ్తున్న మురళీమోహన్‌ను శాఖ కార్యాలయంలో శనివారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డిఐపిఆర్ఓ రమేష్ మాట్లాడుతూ, మురళీమోహన్ విధి నిర్వహణలో ఎంతో అంకితభావాన్ని చూపించేవారని అన్నారు. ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, విధి నిర్వహణ పట్ల చిత్తశుద్దిని ప్రదర్శించేవారని అభినందించారు. డివిజనల్ పిఆర్ఓ ఎస్.జానకమ్మ, జెఆర్ఇ మల్లేశ్వరరావు, పిఆర్ఓ మజ్జి వాసుదేవరావు, ఎవిఎస్ సత్యనారాయణ మాట్లాడుతూ, మురళీమోహన్‌తో తమ అనుబంధాన్ని, ఆయన చేసిన సేవలను వివరించారు.

బాలికలు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు వహించాలి

నెలసరి సమయం లో పరిశుభ్రత చాలా అవసరం

ప్రముఖ స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ ఎం.పద్మ కుమారి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: బాలికలు మంచి ఆహార నియమాలు పాటించడం ద్వారా మంచి ఆరోగ్యం పొందగలరు అని ప్రముఖ స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ ఎం.పద్మ కుమారి తెలిపారు. రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక బిసెంట్ స్కూల్ లో విద్యార్థినిలుకు నెలసరి సమస్యలు, రక్తహీనత, ఆహారం పై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ విద్యార్థినులు నెలసరి సమయం లో పరిశుభ్రత పాటించాలి అని తెలిపారు. నెలసరో సమయాల్లో మార్పులు ఉన్న, వేరే సమస్యలు కనబడుతున్న తల్లికి వివరించి డాక్టర్ ని సంప్రదించాలి అని తెలిపారు. మంచి ఆహారం సమయానికి తీసుకుంటూ, సరైన సమయానికి నిద్ర పోవాలి అని, మానసిక ఒత్తిడిలుకి దూరంగా ఉండాలి అని తెలిపారు. రోజు వ్యాయామం చేయడం లాంటి మంచి నియమాలు వల్ల మెరుగైన ఆరోగ్యం తో పాటు అనారోగ్యం, రక్తహీనత లాంటి ప్రధాన సమస్యలు నుండి దూరం కావచ్చు అని తెలిపారు. ప్రతి ఒక్కరికి గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై అవగాహన పూర్తి కలిగి ఉండడం వల్ల ఎవరైనా అసభ్యంగా ప్రవర్తిస్తే తల్లిదండ్రులు కి గాని, ఉపాధ్యాయులు కి కానీ తెలియజేయాలి అని తెలిపారు. మంచి స్నేహాలు చేస్తూ మంచి ఆలోచనలు కలిగి ఉండాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షురాలు డాక్టర్ కృష్ణ శాంతి, కార్యదర్శి నీత విజ్ఞని, జ్యోతి బచవత్, రాధికరాణి, ఎం.వింధ్య తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బడ్డుకొండచే రైతు భరోసా కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-డెంకాడ: డెంకాడలో స్థానిక శాసన సభ్యులు బడ్డుకొండ అప్పలనాయుడు ఖరీఫ్ 2023 సీజన్ కి సంబంధించిన ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియను చేపట్టింది. ధాన్యం కనీసం మద్దతు ద్వారా క్వింటా సాధారణ రకం రూ.2183/-గా నిర్ధారించింది. ధాన్యం మద్దతు దరతో పాటు గోని సంచులు, లేబరు, రవాణా చార్జిస్ 21 రోజుల్లో రైతుల ఖాతాకు జమ చేస్తున్నాము. కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు దాన్యం వాహనములలో ఎగుమతి చేసిన దగ్గర నుండి మిల్లు వద్ద దిగుమతి అయ్యే వరకు జిపిఎస్ పరికరం ద్వారా ట్రాక్ చేయ బడుతుంది. కనుక వాహన యజమానులు తమ వాహనాలకు జిపిఎస్ పరికరాన్ని తప్పనిసరిగా అమర్చి మాత్రమే ధాన్యము రవాణా చేయవలెను. ధాన్యం అమ్మదలిచిన రైతులు బయోమెట్రిక్ విధానం ద్వారా ధాన్యం అమ్మట తప్పనిసరి. మద్దతు ధర పొందుటకు రైతులు నాణ్యత ప్రమాణాలను పాటించాలి. కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు బంటుపల్లి సత్య వెంకట వాసుదేవప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షులు రంగోలి కనక సింహాచలం , వైస్ ఎంపీపీ పిన్నింటి తమ్మి నాయుడు, సర్పంచ్ శ్రీమతి పతివాడ గౌరీ, సబ్ డివిజనల్ లెవెల్ కో-ఆపరేటివ్ ఆఫీసర్ ఎ.విజయ్ కుమార్, సీఎస్ డీటీ, వ్యవసాయ శాఖ సిబ్బంది,సచివాలయం సిబ్బంది, రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

నూర్చిన ధాన్యాన్ని సురక్షిత ప్రాంతాలకు తరలించాలి

విశాలాంధ్ర-నెల్లిమర్ల: తుఫాను హెచ్చరికల నేపథ్యంలో నూర్చిన ధాన్యాన్ని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని మండల వ్యవసాయ అధికారి ఎం పూర్ణిమ వెల్లడించారు. తుఫాను నేపథ్యంలో నెల్లిమర్ల మండలం తంగుడిబిల్లి, జోగిరాజుపేట, సీతారామునిపేట వరిపొలాలను ఆమె సందర్శించారు.వరి పంట నూర్చిన ధాన్యాన్ని వర్షానికి తడవకుండా సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. టార్పలిన్ , పాలిథిన్ పట్టాలను అందుబాటులో ఉంచుకోవాలని చెప్పారు. తుఫాను వెలిసిన తరువాత ఆ ధాన్యాన్ని ఆరబెట్టాలని చెప్పారు. ఒకవేల వరిచేను తడిస్తే పనలలో మొలకలు రాకుండా 5 శాతం ఉప్పు ద్రావణం పిచికారీ చేయాలని చెప్పారు.

పేపర్‌ప్లేట్ మిషన్ యూనిట్ ప్రారంభం

విశాలాంధ్ర-డెంకాడ : డెంకాడ మండలంలో వైఎస్ ఆర్ క్రాంతి పథం డిఆర్‌డిఎ వారి ద్వారా ఎపిజివి బి డెంకాడ బ్రాంచ్ వారి ఆర్థిక సహాయంతో పిఎంఇజిపి పథకంలో శనివారం పెదతాడివాడ గ్రామం గాధిపల్లి వెంకటలక్ష్మి, పేపర్ ప్లేట్ మిషన్, జెరాక్స్ మిషన్ 2,50,00,0/- యూనిట్ ను గ్రౌండింగ్ చేయటం జరిగింది. ఈ ప్రారంబోత్సవం కార్యక్రమ లో డెంకాడ మండలం ఎంపీపీ బంటుపల్లి సత్య వాసుదేవరావు, వైస్ యంపిపి పిన్నింటి తమ్మి నాయుడు, పెదతాడివాడ గ్రామం యంపిటిసి 1 గౌరవ గాదిపల్లి రమేష్, గ్రామ పెద్దలు, జేసీఎస్ మండల కన్వీనర్ సారిక గౌరీ శంకర్ చేతులమీదుగా పై యూనిట్ ను ప్రారంభించటం జరిగింది. కార్యక్రమంలో మండల వైస్సార్ క్రాంతి పథం ఏపీఎం సీసీ పాల్గొన్నారు.

అర్హులైన వారిని ఓటర్లుగా చేర్పించాలి

రాజాం నియోజకవర్గ ఈఆర్ వో సుధారాణి

విశాలాంధ్ర-వంగర : మీ మీబూతుస్థాయిలో అర్హులైన ప్రతీ ఒక్కరినీ ఓటరుగా నమోదు చేసే బాధ్యత మీపై ఉందని రాజాం నియోజ వర్గ ఈ అర్ వో స్పెషల్ డిప్యూటి కలెక్టర్ సంధ్యారాణి అదేశాలు జారీ చేశారు. శనివారం నాడు ఆమె ఓటర్స్ ప్రత్యేక రోజున బూతుల్లో ఓటర్ల చేర్పులు తదితర వాటిని పరిశీలనకు ఆమె మెట్ట మగ్గూరు గ్రామంలో గల 41,42 బూతులనే కాకుండా అనేక బూతుల ను పరిశీలించి బి ఎల్ వో లకు అదేశాలు జారీ చేశారు.అంతే కాకుండా మరణించిన, గ్రామాంతరం వెళ్లిపోయి ఇతర ప్రాంతాల్లో నివాసం ఉంటున్నటువంటి వారిని, పెండ్లయిన,మరణించిన వారిని ఓటర్ల జాబితా నుండి తొలగించాలని ఆమె సూచించారు.ఓటర్ల జాబితాలో తప్పొప్పు లు లేకుండా చుడాలని,ఓటర్ ఫోటో మార్పు లపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆమె స్పష్ట మైన అదేశాలు జారీచేశారు.గ్రామాల్లోఅ ర్హులైన ఓటర్ల జాబితా ప్రక్రియలో తప్పులు లేకుండా, విమర్శలకుఎటువంటి తావు లేకుండా ప్రతేక శ్రద్ద తీసుకొని ఓటర్లజాబితా సవరణ ప్రక్రియ చేపట్టాలనిబీ ఎల్ వో లకు రాజాంఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్,డిప్యూటీ కలెక్టర్ సుధారాణి బీ ఎల్ వో ల కు సూచించారు.ప్రస్తుతంఎన్నికలు ఏడాది అయినందున అన్ని జాగ్రత్తలు తీసుకోవాలనీ ఏమైనాలోపాలుంటే మీరు ఇబ్బందులు పడక తప్పదని ఆమె హెచ్చరించారు.ఓటర్ల జాబితా సవరణ లుప్రక్రియ సక్రమంగా చేయని బీ ఎల్ వో లుమీద చర్యలు తప్పవన్నారు.ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం పై ప్రత్యేక దృష్టి సారించి లోపాలు లేనివిధంగా విధులు నిర్వహించాలని సూచించారు.ఫారం సిక్స్,సెవెన్,ఎనిమిదవఫారాలు వచ్చిన వాటిని తక్షణమే అన్లైన్ చేయాలని,అశ్రద్ద చయకూడదని కోరారు. గ్రామంలో నివాసం ఉన్నటువంటి వారినే కొత్త ఓటర్లు గా నమోదు చేయాలని సూచించారు. ఎక్కడాఒలంటీర్ల సహకారం తీసుకోవద్దనిఎక్కడాఒలంటీర్ల సహకారం తీసుకోవద్దని, అలా ఎవరైననూ వారి సహకారం తీసు కో నున్నట్లుతన దృష్టికొస్తే వారిపై చర్యలుతప్పవని హెచ్చరించారు.ప్రత్యేక ఓటర్స్ డే రోజున వచ్చిన దరఖాస్తుల ను వారంలోపల బీఎల్ వో లుతమ లాగిన్ లో నమోదు చేయాలనిసూచించారు.డిశంబర్ 9 లోపే మీ లాగిన్ నుండి చేర్పులు,తొలగింపులు,మార్పులు చేయాలని కోరారు.అనంతరం మీ లాగిన్ నుంచిచేర్పులు,తొలగింపు లు,మార్పులు చేయకూడదనిఆమె వివరించారు. 7 లు గుంప గుత్తుగా తీసుకోకూడా దని ఎన్నికల సంఘం అదేశాలు అనుగుణంగావ్యవహరించాలనిఆమె కోరారు. కవంగర, రేగిడి మండలాల్లో కొన్ని బూతులలో ప్రత్యేక ఓటర్సు డే రోజున ఒక్క దరఖాస్తు కూడారాలేదా! కారణం ఏంటని ఆమె బీ ఎల్ఓలను ప్రశ్నించారు. వంగర మండలంలో19,ఋషింగి, తలగాం ఇరువాడ, నీలాయివలస, రేగిడి మండలంలో లచ్చరాయి పురం, తదితర గ్రామాల్లో ఓటర్లు అధికంగా ఉన్నాయని, ఈ బూతులు మీద బీ ఎల్ ఓలు ప్రత్యేక దృష్టిపెట్టాలనిసుధారాణి అదేశాలుజారీ చేశారు. గ్రామంకానివారి ఓటర్లుంటేఫారం సెవెన్ లు పెట్టి తొలగించాలని సూచించారు.ఒకే ఇంటి నంబర్లతో ఏ బూతుల్లో ఓటర్లు ఉంటే అలాంటి ఓటర్లు మీద ప్రతేక శ్రద్ద కనబరిచాలని సూచించారు.ప్రతీ బీయెల్ వో గ్రామాల్లోఇంటింటికీ వెళ్లి అర్హులైన వారిని తప్పని సరిగా ఓటర్లుగా నమోదు కార్యక్రమాన్ని చేపట్టాలని,అశ్రద్ద చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. ఆమె వెంట తహశీల్దార్ ఐజాక్,ఎంపిడివో కార్యాలయ సూపరింటెండెంట్ త్రినాథరావు, బీ ఎల్ వో మీనాకుమారి తదితరులున్నారు.

కలెక్టర్ పోలింగ్ కేంద్రాల సందర్శన

విశాలాంధ్ర-గంట్యాడ: ఓటర్ల జాబితాలలో స్పెషల్ క్యాంపెయిన్ సందర్భంగా శనివారము కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి రామవరం గ్రామంలో గల పోలింగ్ కేంద్రాల సంఖ్య 233.మరియు నరవ గ్రామంలో గల పోలింగ్ కేంద్రాల సంఖ్య 230,231 కేంద్రాలను సందర్శించి సదరు బూతు లెవెల్ అధికారులకు ఫారం నెంబర్ సెవెన్ మరియు ఫారం నెంబర్ ఎయిట్ పూర్తిచేసిన దరఖాస్తుల స్వీకరణలో ఏ రకమైన తప్పులుఉండకూడదు మరియు చేయకూడదని సూచనలు చేశారు. ఇందులో సంబంధిత అధికారులు తాసిల్దార్ నీలకంఠేశ్వర రెడ్డి ఎన్నికల నిర్వహణ అధికారులు కూడా పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

విశాలాంధ్ర-నెల్లిమర్ల: జనవరి 31లోగా జగనన్న ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని జిల్లా హౌసింగ్ అధికారి వి శ్రీనివాస్ ఆదేశించారు. నెల్లిమర్ల ఎంపీడీఓ కార్యాలయంలో శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ నెల్లిమర్ల నగరపంచాయతీ, రూరల్ మండలంలో 340 ఇళ్ల నిర్మాణాలు వివిధ దశలలో ఉన్నాయని వాటిని త్వరిత గతిన పూర్తి చేయాలని చెప్పారు. సమావేశంలో ఎంపీడీఓ రామారావు, నగరపంచాయతీ కమిషనర్ పి బాలాజీ ప్రసాద్, ఎఇ ఆర్ పవన్ , వర్క్ ఇన్స్పెక్టర్ మురళి పాల్గొన్నారు.

రాజా సాహెబ్, మాన్సాస్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు డా. పివిజి రాజు శత జయంతి ఉత్సవాలు

విశాలాంధ్ర-డెంకాడ: రాజా సాహెబ్ డా. పివిజి రాజు శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఎంవీజీ ఆర్ కళాశాలలో వర్చువల్ స్మారక ఉపన్యాసాన్ని నిర్వహించారు. రాజా సాహెబ్, మాన్సాస్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు డా. పి.వి.జి రాజు, శత జయంతి ఉత్సవాల్లో భాగంగా, ఎం.వి.జి.ఆర్ శనివారం "రాజా సాహెబ్ యొక్క విజన్ అండ్ ఫిలాసఫీ వాటి రియలైజేషన్ అండ్ రిలేవెన్స్ టు ప్రెజెంట్ టైమ్స్" అనే అంశంపై డా. జయప్రకాష్ నారాయణ్ చేత వర్చువల్ స్మారక ఉపన్యాసం నిర్వహించారు. విద్య, వ్యవసాయం మొదలైన రంగాలలో డా. పి.వి.జి.రాజు గొప్పతనం మరియు సామాజిక సేవల గురించి జయప్రకాష్ నారాయణ్ విద్యార్థులతో సంభాషించారు. పివిజి రాజు రాజకీయ జీవితం మరియు రాష్ట్ర మరియు కేంద్ర మంత్రిత్వ శాఖలలో భాగంగా ఆయన చేసిన విలువైన పనులను కూడా పంచుకున్నారు. రాజకీయాలలోని ప్రస్తుత గతిశీలతను అర్థం చేసుకోవాలని, డా. పివిజి రాజు వంటి గొప్ప వ్యక్తుల నుండి స్ఫూర్తిని పొంది, సరైన నిర్ణయం తీసుకోవడం వలన సరైన నాయకులను ఎన్నుకోవచ్చని తద్వారా బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని ఆయన విద్యార్థులను కోరారు. విద్యార్థులు ఆయనతో సంభాషించి ప్రస్తుత రాజకీయాలు, రాజకీయాల్లో యువత పాత్రపై పలు ప్రశ్నలు సంధించారు. డా. పివిజి రాజు పేరు మీద యాజమాన్యం ఏడాది పొడవునా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు ఆయన చాలా సంతోషంగా భావించారు మరియు విద్యార్థులందరికీ మరియు యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే, ఎం.వీ.జీ.ఆర్ ఈరోజు మొదటి సంవత్సరం విద్యార్థుల కోసం 24వ సర్ విజ్జీ ట్రోఫీ 2023 క్రికెట్ టోర్నమెంట్‌ని నిర్వహిస్తోంది. పి.సీతారామ రాజు, డైరెక్టర్-ఎం.వి.జి.ఆర్ టాసు చేసి టోర్నమెంట్‌ను ప్రారంభించారు మరియు క్రికెట్ క్రీడాకారులందరికీ శుభాకాంక్షలు తెలియజేసారు. వర్చువల్ సెషన్‌కు డా. వై.ఎం.సి శేఖర్, వైస్ ప్రిన్సిపాల్-ఎం.వి.జి.ఆర్, శ్రీ ఎస్.మోహన్ కుమార్, డీన్-విద్యార్థులు, శ్రీ ఎన్.షణ్ముఖరావు, ఎం.వి.జి.ఆర్-ఎన్.ఎస్.ఎస్ పిఓ, డా. ఉమా మహేష్, ఎం.వి.జి.ఆర్ లైబ్రేరియన్, ఫ్యాకల్టీ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ రఘురాజుని కలిసి సంఘీభావం తెలిపిన ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్

విశాలాంధ్ర-శృంగవరపుకోట: సి.ఎం. జగన్మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావాలని దృఢమైన సంకల్పంతో ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు చేస్తున్న జయహో జగనన్న పాదయాత్రలో భాగముగా శనివారం 25వ రోజు చిలకలూరిపేట పార్టీ కార్యాలయం వద్ద నుండి బయలుదేరి నగర శివారులో గల రిలయన్స్ పెట్రోల్ బంకు వరకు 3 కి.మీల దూరం పాదయాత్ర చేశారు. ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజుని శనివారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో గుంటూరు జిల్లా ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ కలిసి శుభాకాంక్షలు సంఘీభావం తెలియజేసారు. ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి మరోసారి కావాలనే సంకల్పంతో ఎమ్మెల్సీ రఘురాజు తిరుమలకు పాదయాత్ర చేయడం విశేషమని కొనియాడారు.

29 మంది రైతులకు బిందుసేద్య పరికరాలు అందజేత

ఎపిఎంఐపి పిడి లక్ష్మీనారాయణ వెల్లడి

విశాలాంధ్ర-జామి: మండలంలోని 29మంది రైతులకు 35 హెక్టార్లుకుగాను బిందు, తుంపరసేద్య పరికరాలను అందేయడమే కాకుండా వారి పొలాలలో బింగించడం జరిగిందని ఎపి మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు పిడి పిఎన్‌వి లక్ష్మీనారాయణ తెలిపారు. శనివారం ఆయన జామిలోని మాదవరాయమెట్ట వద్ద రంభ సన్ని లనే రైతు పొలంలో ఉన్న బిందు,తుంపర సేద్య పరికరాల పనితీరును స్వయంగా పరిశీలించారు. ఈసందర్భంగా పిడి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఈరైతుకు దాదాపు రూ.61వేల విలువన పరికరాలను అందజేసామన్నారు. వీటిలో రూ.50వేలకు ప్రభుత్వం రాయితీ ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే మండలంలో 20లక్షల విలువైన బిందు సేద్యం పరికరాలను అందజేసామన్నారు. వీటికి సగం వరకు రైతులకు రాయితీ వచ్చిందన్నారు. బిందు సేధంతో రైతులకు 20శాతంకు పైగా దిగుబడి అధికంగా వస్తుందని, విద్యుత్,ఎరువుల ఆదా ఉంటుందన్నారు. అలాగే కూలీల సమస్య పెద్దగా ఉండదన్నారు. సాగునీరు ఆదా అవుతుందన్నారు. ఈకార్యక్రమంలో మైక్రోఇరిగేషన్ ఇంజినీర్‌శ్రీనివాస్, ఏరియా అధికారి మూర్తి, ఆర్‌బికె ఎఎవో అలేఖ్య, సిబ్బంది చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు. ..

రామమందిర నిర్మాణానికి భూమి పూజ

విశాలాంధ్ర-మెంటాడ : స్వస్తిశ్రీ చంద్రమాన శోభ కృత నామ సంవత్సర కార్తీక శుద్ధ పంచమి శనివారం 10 20 నిమిషాలలో పుష్యమి నక్షత్ర యువత మకర లగ్గం ముందు శ్రీ రామ మందిరం నిర్మాణం కొరకు భూమి పూజ గ్రామ పెద్దలు చేయడం జరిగింది ఎన్నో ఏళ్ల క్రితం నిర్మించిన ఈ రామ్ మందిరం శిథిలావస్థకు చేరుకుందని దీని స్థానంలో నూతన మందిరం నిర్మాణం చేపట్టడం కొరకు గ్రామ ప్రజలందరూ ఒక తాటిపై వచ్చిపూ నుకోవడం జరిగినది అందులో భాగంగా శనివారం గ్రామ పురోహితులు కాశీనాధ వీర వెంకట శ్యాంబాబు గ్రామ పెద్దలైన మాచర్ల అప్పారావు దంపతులు ముప్పిడి వెంకట కామరాజు దంపతులు కాశీనాథ్ రమణాజీ దంపతులు లతో భూమి పూజ చేయడం జరిగింది. ఈ రామ మందిర నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో గ్రామ ఎంపీటీసీ పతివాడ కుమారి సర్పంచ్ రేగిడి రాంబాబు మాజీ సర్పంచులు దంతులూరి రంగరాజు పాండ్రంకి కొండమ్మ పాండ్రంకి సన్యాసి రావు మండల తిరుపతి రావు ముప్పిడి కృష్ణారావు నడుపూరు సత్యనారాయణ నంబూరి భీమరాజు వల్లూరి జనార్దన్ పాండ్రంకి వరహాల రావు గండ్రేటి అప్పలనాయుడు పాండ్రంకి రాము ముప్పిడి రాము పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు శ్రీ రామ మందిరం నిర్మాణం కొరకు గ్రామ పెద్దలు భక్త బృందం నుంచి ఆర్థిక సహాయాలు ఆలయ కమిటీ కోరుచున్నది కావున ఎవరికి తోచిన సహాయం వారు ఆర్థిక సహాయం ఇవ్వవలసిందిగా కోరుతున్నారు.

రాష్ట్ర కొప్పుల వెలమ చైర్మన్ నాయుడుబాబు సంఘీభావం

శృంగవరపుకోట: ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు చేస్తున్న జయహో జగనన్న పాదయాత్రలో భాగంగా శనివారం వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయ ఇంఛార్జి & నవరత్నాలు కార్యక్రమ వైస్ చైర్మన్ అంకంరెడ్డి నారాయణ మూర్తి, విజయనగరం జిల్లా నుండి మాజీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులునాయుడు, రాష్ట్ర బి.సి. కొప్పలవెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడుబాబు, పార్టీ పంచాయితీ రాజ్ విభాగం శ్రీకాకుళం, పార్వతీపురం & అల్లూరి సీతారామరాజు జిల్లాల జోనల్ ఇంఛార్జి మెరపల సత్యనారాయణ, విజయవాడకు చెందిన నాయకులు అప్పారావు తదితరులు కలిసి శుభాకాంక్షలు, సంఘీభావం తెలియజేసి, పాదయాత్రలో పాల్గొన్నారు.

జనసేన ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఉచితంగా సరుకులు

ఏపీ దివ్యాంగుల జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా

విశాలాంధ్ర-వేపాడ: ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం నియోజకవర్గకేంద్రం ఎస్ కోటలోని ఆర్కే కళ్యాణమండపంలో 60మంది దివ్యాంగులకు నిత్యావసరాల సరుకులు ఉచిత పంపిణీ జరుగుతుందని ఏపీ దివ్యాంగుల జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జనసేన పార్టీ నాయకులు కోలా మధు తెలిపారు. వేపాడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం లోని జనసేన నాయకులు కొట్యాడ లోకాభిరామ కోటి, సుంకరి అప్పారావు, అలమండ రాంబాబు,గొరపల్లి రవికుమార్, పీవి ఎస్ వర్మ రాజు జొన్నపల్లి సత్తిబాబు తదితరుల ఆర్థిక సాయంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా హాజరు కానున్న దివ్యాంగులు, పార్టీ సభ్యులందరికి వేపాడ జనసేన పార్టీ ఉపాధ్యక్షులు కోలా కన్నయ్య దొర ఆర్థికసాయంతో మధ్యాహ్న భోజనం ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఈసమావేశంలో దివ్యాంగుల నేతలు ప్రసాద్, సన్యాసినాయుడు, ఆశాజ్యోతి భాషా, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా శ్రీసూర్య భగవానుని కళ్యాణ మహోత్సవం

విశాలాంధ్ర-శృంగవరపుకోట: శృంగవరపుకోట పట్టణంలోని పుణ్యగిరి రోడ్డులో ఉన్న శ్రీ సూర్య భగవానుని ఆలయంలో శనివారం శ్రీ ఉషాపద్మినీ ఛాయ సమేత శ్రీ సూర్యనారాయణ స్వామి కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్త స్వర్గీయ ముక్కు రంగారావు భార్య జానకి బాయి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఆలయ అర్చకులు నిర్వహించారు. వేద పండితులు విన్నకోట సూరిబాబు, శంకర్రావు, భాస్కర శర్మ వేద మంత్రోచ్చారణల మధ్య కళ్యాణ కర్తలుగా ఆరాధ్యుల శ్రీనివాసరావు దంపతులు, ఆరాధ్యుల కృష్ణ దంపతులు కళ్యాణంలో కూర్చున్నారు. ఈ కళ్యాణం తిలకించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కల్యాణోత్సవానికి ముందుగా సూర్యనారాయణ స్వామికి ప్రత్యేక పూజలను వేకువజాము 4 గంటల నుంచి నిర్వహించారు. కళ్యాణం అనంతరం ఆలయ ప్రాంగణంలో పెద్ద సంఖ్యలో హాజరైన భక్తులకు భారీ అన్న సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.కోట బ్రాహ్మణ సమైక్య సభ్యులు పాల్గొన్నారు.

ఆసుపత్రికి వెళ్ళి పించన్ అందజేత

విశాలాంధ్ర-జామి: తమ గ్రామానికి చెందిన వృద్ధుడు అత్యవసరంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతుండడంతో అతనిని పించన్ నేరుగా తీసుకువెళ్ళి ఇస్తే వారికి ఈపరిస్థితిలో ఉపయోగపడు తుందనే ఆలోచన ఓసర్పంచ్, ఎంపిటిసికి వచ్చింది. అనుకున్నదే తడువుగా వలంటీర్‌ను తీసుకువెళ్ళి ఆసుపత్రిలోనే పించన్ అందజేసారు. మండలంలోని మొకాసా కొత్తవలసకు చెందిన శిరికి అచ్చిబాబు అనే వృద్ధునికి 20రోజులక్రితం పాము కాటు వేయడంతో ప్రస్తుతం ఎస్‌కోట సిహెచ్‌సిలో చికిత్స పొందుతున్నాడు. అతనికి ఈనెల పించన్ అందజేయలేమని వలంటీర్ చెబుతున్న సమయంలో సర్పంచ్ ప్రతినిధి బంటుపల్లి సంతోష్, ఎంపిటిసి ప్రతినిధి పొడిపిరెడ్డి ఎర్నాయుడు, స్థానిక వైసీపీ నేత గార సూర్యనారాయణ ఆసుపత్రికి వలంటీర్ రొబ్బినారీమణిని నేరుగా తీసుకువెళ్ళి పించన్ అందజేసారు. ఈవిషయం తెలుసుకున్న గ్రామస్థులు వీరి సేవలను కొనియాడారు.

గ్రామీణ వ్యవసాయ పనుల పరిశీలనకు నైరా కళాశాల విద్యార్థులు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : ఎస్.కోట మండలంలోని గౌరపురం గ్రామానికి శ్రీకాకుళం జిల్లా, ఆముదాలవలస మండలం లోని నైరా వ్యవసాయ కళాశాలకు చెందిన విద్యార్థులు దేవి, ధనలక్ష్మి, ప్రవళిక, సావిత్రి, శ్రీదేవి, వ్యవసాయ గ్రామీణ పని అవగాహన, అనుభవ కార్యక్రమం నిమిత్తం శనివారం విచ్చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మూడు నెలలు రైతులతో పాటు ఉండి వాళ్ళు ఏఏ పనులు వ్యవసాయంలో అవలంభిస్తున్నారు, చదువుకునేటప్పుడు రైతులు చేసే పనుల్లో ఏదైనా వ్యత్యాసం ఉందా, వాళ్ళు చేసే వనుల్లో భాగస్వాముపై అలాగే ఆర్బీకేలలోఏఏ కార్యక్రమాలు జరుగుతున్నాయి, ఏ. సేవలు రైతులకు అందుబాటులో ఉన్నాయని ఈ మూడు నెలలు నేర్చుకోవడం జరుగుతుందని వ్యవసాయ అధికారి రవీంద్ర వివరించారు.

సకాలంలో ధాన్యం కొనుగోలు చేయాలి

విశాలాంధ్ర-గజపతినగరం: టిడిపి రాష్ట్ర కార్య నిర్వహణ కార్యదర్శి కరణం శివరామకృష్ణ రైతు భరోసా కేంద్రాల్లోనూ సకాలంలో ధాన్యం కొనుగోలు ప్రారంభించకపోవడం వల్ల సమ స్యలు ఉత్పన్నమవుతున్నాయన్నారు శనివారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో టిడిపి రాష్ట్ర కార్య నిర్వహక కార్యదర్శి కరణం శివరామకృష్ణ మాట్లాడుతూ అనూహ్య వాతావరణ మార్పులు సైతం మరింత కలవరానికి గురి చేస్తున్నాయని వాపోతున్నారు రైతుల నుండి చివరి ధాన్యం గింజ వరకు కొనుగోలు చేస్తామని ప్రభుత్వ నేతలు అధికారులు చెపుతున్న క్షేత్రస్థాయిలో మాత్రం వారి మాటలకు పొంతన కనిపించడం లేదని అన్నారు దొరికిన కాడికి అప్పులు తెచ్చి ఆరుగాలం శ్రమించి పంట పండించిన అన్నదాతకు దానిని అమ్ముకోవడానికి మాత్రం తిప్పలు తప్పడం లేదు దాన్యం కొనుగోలుకు సంబంధించి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ధ్వజమెత్తారు ప్రభుత్వం స్పందించని పక్షంలో తమకు ఆత్మహత్యలే శరణ్యమని అన్నదాతలు వాపోతున్నారు సకాలంలో సంచులు రవాణా సౌకర్యాలు కల్పించి చివరి గింజ వరకు రైతులు నుండి ధాన్యం కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు లంక చిన్ననాయుడు లంక సత్యనారాయణ కర్రీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మజ్జి తనిష్కకు రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ పోటీలలో యోగాలో మూడో స్థానం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : పట్టణానికి చెందిన విద్యార్థిని మజ్జి తనిష్కకు రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ పోటీలలో యోగాలో మూడో స్థానం లభించింది. ఈ మేరకు రెడ్ క్రాస్ యోగా శిక్షణ కేంద్రం నిర్వాహకుడు ఆరి సుందర శివరావు శనివారం విడుదల చేసిన ప్రకటనలో పట్టణంలోని కనపాకకు చెందిన ఏడవ తరగతి విద్యార్థిని మజ్జి తనిష్క రెడ్ క్రాస్ యాగ శిక్షణ కేంద్రంలో గత ఏడాదికాలంగా శిక్షణ తీసుకుంటుందని పేర్కొన్నారు. ఇటీవల పశ్చిమగోదావరి జిల్లా వీరవాసరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రస్థాయి క్రీడా పోటీలలో యోగ పోటీలలో విద్యార్థిని మజ్జి తనిష్క మూడవ స్థానం సాధించి పతకాన్ని చేజిక్కించుకుందని పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం స్థానిక రెడ్ క్రాస్ శిక్షణ కేంద్రంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో విద్యార్థిని తనిష్కను కేంద్రం ఇన్చార్జి కె.ఆర్.డి.ప్రసాద్ అభినందించారు.ఈ కార్యక్రమంలో పలువురు యోగ అభ్యసకులు పాల్గొన్నారు.

నేటి తెలంగాణ ఎన్నికల పలితాలపై సర్వత్రా ఎదురుచూపులు

-ఇండియా-పాక్ వరల్డ్ కప్ ఫైనల్ కంటే ఉత్కంఠగా ఎదురుచూస్తున్న ఏపీప్రజలు

-2024 సాధారణ ఎన్నికలకు ఈఫలితాలే మార్గదర్శకం అంటున్న రాజకీయ విశ్లేషకులు

-మాజిక్ పిగర్ 60సీట్లు ఎవరికి వస్తాయో మరికొద్ది గంటల్లో తేలనున్న తెలంగాణ

విశాలాంధ్ర-పార్వతీపురం/సీతానగరం : నేడు ప్రకటన చేయనున్న తెలంగాణా శాసనసభ ఎన్నికల కౌంటింగ్ పలితాలపై భారతదేశంతోపాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములోని అన్నివర్గాల ప్రజలు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర విభజన తరువాత 2014లో జరిగిన మొదటి శాసనసభ ఎన్నికల్లో టి ఆర్ ఎస్ విజయం సాధించి జూన్ 2న కెసిఆర్ తెలంగాణా రాష్ట్ర మొదటిముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు.2018లో జరిగిన ఎన్నికల్లో కూడా టి ఆర్ ఎస్ మెజారిటీ సాధించి రెండోసారి ముఖ్యమంత్రి అయ్యారు.2023 నవంబర్ 30న జరిగిన మూడోసారి ఎన్నికల్లోకూడా బి ఆర్ ఎస్ హాట్రిక్ సాధించి మూడోసారి సీఎం అయ్యేందుకు బి ఆర్ యస్ అదినేత కెసిఆర్ నేటి ఎన్నికల ఫలితాలకోసం ఎంతో ఉత్కంఠతో ఎదురుచూస్తున్నారు. రాష్ట్ర శాసనసభలో 119సీట్లుఉండగా, 60స్థానాలు ఏపార్టీ దక్కించుకుంటే ఆపార్టీ అధికారంలోకి రావడానికి పూర్తి అవకాశంవుంటుంది. కానీ నేటి తెలంగాణ శాసనసభ ఎన్నికల కౌంటింగ్ పలితాలు కాంగ్రెస్ కే ఎక్కువఅవకాశాలు ఉన్నట్లు పెద్దఎత్తున పోల్ సర్వేలు వెల్లడించాయి. ఇప్పటికే కాంగ్రెస్ అధినాయత్వంకూడా దీనిపై ప్రత్యేక దృష్టి సారించింది. ఖచ్చితంగా నేటి తెలంగాణ ఎన్నికల పలుతాల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ స్థాపన తథ్యమని ప్రతీఒక్కరు మాట్లాడుకోవడంతో పాటు నిఘా వర్గాలు సైతం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని సంకేతాలు ఇవ్వడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. ఎలా అయిన మూడోసారి ప్రభుత్వాన్ని స్థాపించాలని బి ఆర్ ఎస్ ఎత్తుకు పైఎత్తులు వేస్తున్నట్లు తెలుస్తోంది. దీనిలో బాగంగానే ఎన్నికల ఫలితాల ప్రకటనలో అప్రమత్తంగా ఉండి అవసరంమయితే పొత్తులతోనైనా ప్రభుత్వ స్థాపన కోసం చర్యలు తీసుకోవడంలో దృష్టి పెట్టారని అదే విశ్వసనీయ సమాచారం. ఇటువంటి సమయంలో వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్ లో ఇండియా - పాకిస్తాన్ ఆడితే ఎంత ఉత్కంఠగా మ్యాచ్ చూడటానికి, పలితాలు కోసం ఎదురుచూస్తారో అదేతరహాలో నేటి తెలంగాణ ఎన్నికల కౌంటిగ్ కోసం తెలంగాణాతోపాటు దేశంఅంతా ఎప్పుడు ఆదివారం 10గంటలు వస్తుందా అని ఎదురుచూస్తున్నారు. డిసెంబర్ 3న కౌంటింగ్ జరిగేరోజు (నేడు)ఆదివారం కావడంతో అన్నివర్గాలవారు కూడా తమ పనులు రద్దు చేసుకొని టీవీల ముందు ఉండేలా ఏర్పాట్లు చేసుకున్నారు. తెలంగాణా శాసనసభ ఎన్నికల కౌంటింగ్ లో బి.ఆర్.ఎస్ ఓటమి చెంది కాంగ్రెస్ గెలిస్తే 2024లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో జరుగనున్న సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ విజయంతథ్యమని ఇక్కడున్న అన్ని వర్గాల నాయకులు,ప్రజలు మాట్లాడుకుంటున్నారు. చివరకు రాజకీయపార్టీల నాయకులు కూడా ఇదే అంశాన్ని చెబుతున్నారు. అక్కడ కాంగ్రెస్ పార్టీకీ మెజారిటీ రాకపోయి,బి.ఆర్.ఎస్ పూర్తి మెజారిటీతో అధికారంలోకి వస్తే మన రాష్ట్రంలో వైఎస్సార్సీపీ రెండోసారి అధికారంలోకి వచ్చే సూచనలు కనిపిస్తున్నట్లేనని వారంతా చర్చించుకోవడం గమనార్హం.శనివారంనాడు ఎక్కువమంది ఎన్నికల పలితాలు ఎలాఉంటాయని ఎక్కడికక్కడ చర్చలు జరగడమే కాకుండా, తెలంగాణ రాష్ట్రంలో ఉండే బందువులు,స్నేహితులు, వలసకూలీలు, స్థిరపడిన వారితో మాట్లాడి విశ్లేషణ చేసుకోవడం సర్వత్రా కనిపించింది. క్రికెట్ చరిత్రలో వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్ కు ఎంత ఉత్కంఠగా ఉంటుందో నేటి తెలంగాణ ఎన్నికల పలితాలపై కూడా అంతే ఉత్కంఠ నెలకొంది.పెద్ద ఎత్తున బెట్టింగ్ కూడా జరిగిందనే ప్రచారం జోరుగా వినిపిస్తుంది. ఏది ఏమైనా రేపటి (2024)ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములోని శాసనసభ ఎన్నికలతోపాటు దేశవ్యాప్తంగా జరుగనున్న సార్వత్రిక ఎన్నికలకు నేటి తెలంగాణ పలితాలే దిక్సూచిగా ఉంటాయని విశ్లేషకులు,రాజకీయ పార్టీల కురు వృద్ధులు, వయస్సుపైబడిన వారు చెప్పడం గమనార్హం. నేడు, రేపు ఎన్నికల ప్రకటన తరువాత కేంద్ర, రాష్ట్రాల్లో పలు మార్పులు,చేర్పులు రావడం ఖాయం. ఏదిఏమైనా టి ఆర్ ఎస్ అధికారంలోకి రావాలని వైఎస్సార్సీపీ నేతలు, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని టీడీపీ నేతలు కోరుకోవడం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో అన్నిచోట్ల కనిపిస్తుంది. తెలంగాణ రాష్ట్రఎన్నికల్లో జనసేన ఒక్క చోటకూడా గెలవకపోతే రేపటి రానున్న సాధారణ ఎన్నికలలో ఆంధ్రప్రదేశ్ లో టీడీపీ- జనసేన పొత్తుపై మరలా ప్రశ్నార్థకంగా మారే అవకాశాలు కన్పిస్తున్నాయి...